E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు    జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో పని చేయుటకు నియోజకవర్గాలవారీగా విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387

PUBLISHED: TELANGANA    సంపుటి :01    సంచిక :163    శుక్రవారం 22 మే 2026    ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్    పేజీలు: 08    వెల :05/-

## నిప్పుల కొలిమిలా తెలంగాణ

### ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్



2 లో

## ‘ధరణి’ తెచ్చిన తిప్పలు తప్పిస్తాం

### మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 21 మే (తెలుగు గళం ):** “గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, ధరణి పోర్టల్‌లోని లోపాల వల్ల పేదలు, రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాడు గడీల పెత్తనంలో బందీ అయిన భూ రికార్డులను విడిపించి, భూములపై పేదలకే సర్వాధికారాలు కల్పిస్తాం” అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గురువారం సత్తుపల్లిలోని ఎంఆర్ గార్డెన్స్ లో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాలకు సంబంధించిన ‘ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక – ప్రజా దర్బార్’ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి.. వందలాదిగా తరలివచ్చిన ప్రజల నుంచి స్వయంగా వినతులు స్వీకరించి, గత ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

నాడు కాగితాల మోసం.. నేడు అకౌంట్లలోకి కాసులు



2 లో

ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు అడ్డగోలుగా రూ.8 లక్షల 18 వేల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. “అప్పులు ఉన్నాయని నెపంతో మేము చేతులు ముడుచుకుని కూర్చోలేదు. ఉన్న వనరులతోనే పేదవాడికి భద్రత, భరోసా కల్పిస్తున్నాం.

## హైదరాబాద్ మెట్రో రెండో దశకు

### కేంద్రం గ్రీన్ సిగ్నల్



2 లో

## మా తాతను హత్య చేసింది టీడీపీ కాదా?

### జగన్ సంచలన వ్యాఖ్యలు



2 లో

## కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్ళు తెరవండి

### ధాన్యం కొనుగోళ్లపై సీఎంకు కేటీఆర్ లేఖ

**న్యూస్ డెస్క్, 21 మే (తెలుగు గళం ):** రాష్ట్రంలో పంటల కొనుగోళ్లలో నెలకొన్న తీవ్ర సంక్షోభం, రైతుల అవస్థలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన గురువారం బహిరంగ లేఖ రాశారు. రెండు నెలలుగా కొనుగోలు కేంద్రాల్లో రైతులు అష్టకష్టాలు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై నిప్పులు చెరిగిన కేటీఆర్.. ఎల్లుండి జరగబోయే కేబినెట్ మీటింగ్‌లోనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నరేళ్లపాటు కొండంత ధైర్యంతో బతికిన అన్నదాత ఇవాళ అత్మవిశ్వాసం కోల్పోయి రోడ్డున పడ్డారని ఆరు దశాబ్దాల పాటు పడ్డ కష్టాలు శాశ్వతంగా తీరిపోయాయని సంబరంగా సాగుచేసుకుంటున్న రైతు నోట్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మట్టి కొట్టిందని దుయ్యబట్టారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారని మండిపడ్డారు.

ఆ సోయి మీలో కనిపించడం లేదు:

ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయని అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్తనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారుని ఆరోపించారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు.



2 లో

## భూముల రేట్లకు రెక్కలు

- జూన్ 1 నుంచి కొత్త ధరలు
- ఓఆర్ఆర్ లోపల భారీ పెంపు
- 25-50 శాతం వరకూ హైక్
- రిజిస్ట్రేషన్ విలువల పెంపు
- రియల్ ఎస్టేట్‌కు బూస్ట్
- క్యూర్, ప్యూర్ ప్రాంతాలపై ఫోకస్
- వనస్థలిపురంలో భారీ జంప్
- మార్కెట్ రేట్లకు దగ్గరగా విలువలు
- ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య జోరు
- పట్టణాల చుట్టూ భూముల బూమ్
- గ్రామీణ ప్రాంతాల్లో స్వల్ప పెంపు



**న్యూస్ డెస్క్, 21 మే (తెలుగు గళం ):** భూముల ధరలను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఆరు నెలల క్రితమే రిజిస్ట్రేషన్ల శాఖ పెంచిన ధరల నివేదికను సమర్పించింది. ఆ తర్వాత ఓ ప్రైవేట్ ఏజెన్సీతోనూ క్రాస్ చెక్ చేయించారు. వచ్చే మంత్రివర్గ సమావేశంలో మార్కెట్ విలువలను ఆమోదించనున్నారు. జూన్ 1వ తేదీ నుంచి పెంచిన భూముల ధరలు అమల్లోకి రానున్నాయి. రియల్ ఎస్టేట్ పడిపోయిందన్న ప్రచారం ఉత్తదేనని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గత నాలుగేళ్ల ట్రాన్సక్షన్స్ కు తగ్గట్లుగానే ఈ ఏడాది కూడా ఉన్నాయన్నారు. అయితే తన అంచనాలకు తగినట్టు పెరగడం లేదని కుండబద్దలు కొట్టారు. ఈ క్రమంలోనే మార్కెట్ విలువల పెంపు ప్రస్తావన ఆసక్తిగా మారింది. అందరూ రియల్ ఎస్టేట్ వ్యాపారం తిరోగమనంలో ఉన్న నేపథ్యంలో ధరల పెంపు తగదని వాదించారు. అయితే సీఎం అభిప్రాయంతో పెంపు ప్రస్తావన అనివార్యమని స్పష్టమైంది. ఎక్కడెక్కడ ఎలా పెంచుతారోనన్న చర్చ జోరుగా సాగుతున్నది. రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించారు. క్యూర్, ప్యూర్, రేర్ ప్రాతిపదికనే భూముల ధరలను చూస్తున్నారు. ప్రధానంగా క్యూర్(కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ), ప్యూర్(పెరీ అర్బన్ రీజినయన్ ఎకానమీ) ప్రాంతంలో అత్యధికంగా పెంచనున్నారు. రేర్(రూరల్ అగ్రికల్చర్ రీజినల్ ఎకానమీ) ప్రాంతంలో నామమాత్రంగా పెరుగుతాయని అధికారుల నుంచి అందిన సమాచారం. ఇప్పటికే ప్రతిపాదించిన రేట్ల నివేదికను రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస?రెడ్డి ఫైనల్ చేసినట్టు తెలిసింది.

ఔటర్ లోపలే కీలకం

ఔటర్ రింగ్ రోడ్డు లోపల భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇక్కడే ట్రాన్సక్షన్స్ లెక్కలేనన్ని జరుగుతున్నాయి. రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులన్నీ ఇక్కడే కొలువుదీరాయి. ఇప్పటికే గజం ధర రూ.లక్షల్లో పలుకుతుంది. అయితే మార్కెట్ విలువలు మాత్రం రూ.10వేల నుంచి రూ.25వేలలోపే ఉన్నాయి. వీటిని అక్కడి సేల్స్ ను బట్టి పెంపు ప్రతిపాదనలను సిద్ధం చేశారు. ఉదాహరణకు మార్కెట్ విలువ గజం రూ.10వేలు ఉంటుంది. కానీ బహిరంగ మార్కెట్లో రూ.50 వేల వరకు పలుకుతుంది. ప్రస్తుతం ఈ రెండింటి వ్యత్యాసాన్ని తగ్గించేందుకు కసరత్తు చేశారు. ఇప్పటికే ధరలు పెరిగిన క్రమంలో ఆయా ప్రాంతాల్లో 25 నుంచి 50 శాతం వరకు పెంచాలని నిర్ణయించినట్టు సమాచారం. ఔటర్ లోపల ఎకరాల్లో స్థలాలు దొరకడం లేదు. ఏనాడో దాదాపు నాలా కన్వర్షన్ గా మారింది. కేవలం శ్రీశైలం- హైదరాబాద్ మార్గంలోనే కాస్త పొలాలు కనిపిస్తున్నాయి. మిగతా అన్ని ప్రాంతాలూ రెసిడెన్షియల్ జోన్ గా మారిపోయాయి..

మిగతాది 2 లో..

## కార్మికులకు

### భారీ శుభవార్త చెప్పిన సీఎం



2 లో

## కాళేశ్వర తీరాన పుష్కర వైభవం

### వైభవంగా సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభం



6 లో

# కార్మికులకు భారీ శుభవార్త చెప్పిన సీఎం.. వేతనాలు పెంపు

| కార్మికుల కేటగిరీ | పాత వేతనం (రూ.) | కొత్త వేతనం (రూ.) |
|---|---|---|
| అన్‌స్కిల్డ్ (నైపుణ్యం లేనివారు) | రూ. 12,750 | రూ. 16,000 |
| సెమీ-స్కిల్డ్ (పాక్షిక నైపుణ్యం) | రూ. 13,592 | ... రూ. 17,000 |
| స్కిల్డ్ (నైపుణ్యం కలిగినవారు) | రూ. 13,772 | రూ. 18,500 |
| హై-స్కిల్డ్ (అధిక నైపుణ్యం) | రూ. 14,607 | రూ. 20,000 |

న్యూస్ డెస్క్, 21 మే (తెలుగు గళం ): తెలంగాణలోని లక్షలాది మంది కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో శ్రామికుల కనీస వేతనాలను భారీగా పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. పెంచిన ఈ కొత్త వేతనాలు వచ్చే జూన్ 1 నుంచే అమల్లోకి రానున్నాయని స్పష్టం చేశారు. వేతనాల సవరణ కోసం రాష్ట్రాన్ని ప్రభుత్వం మూడు జోన్లుగా విభజించింది. ఇందులో జోన్-1 కింద మున్సిపల్ కార్పొరేషన్లు, జోన్-2 కింద మున్సిపాలిటీలు, జోన్-3 కింద గ్రామీణ ప్రాంతాలను చేర్చినట్లు సీఎం వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించామని, కార్మికులను నాలుగు విభాగాలుగా చేసి కనీస వేతనాలు నిర్ణయించామని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

ఏ కేటగిరీకి ఎంత పెరిగిందంటే?

ప్రధాన నగరాలు, కార్పొరేషన్లు ఉన్న జోన్-1 పరిధిలో కార్మికుల నైపుణ్యత ఆధారంగా వేతనాలను ప్రభుత్వం సవరించింది.

కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల పదేళ్లు నష్టపోయారు

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో కార్మికుల కనీస వేతనాలను నిర్ణయించడంలో ఘోరమైన నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. ఫలితంగా రాష్ట్రంలో దాదాపు 1.11 కోట్ల మంది కార్మికులు పదేళ్ల పాటు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందుకే అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే, గల్ఫ్ దేశాలకు వలస వెళ్లే కార్మికుల రక్షణ, సంక్షేమం కోసం త్వరలోనే ఒక అద్భుతమైన 'గల్ఫ్ పాలసీ'ని తీసుకురాబోతున్నామని, ప్రస్తుతం గల్ఫ్ వెళ్లేవారి బాధ్యతను ప్రభుత్వమే చూసుకుంటోందని భరోసా ఇచ్చారు.

ఏఐ యుగంలో యువత చదువులపై సీఎం కీలక సూచనలు

కేవలం డిగ్రీలు పూర్తి చేసి, ఉద్యోగం లేదా ఉపాధి రాని చదువులతో ఎలాంటి ప్రయోజనం లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను దృష్టిలో పెట్టుకుని నైపుణ్య ఆధారిత చదువులపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్ర యువత తమ స్కిల్స్ పెంచుకుంటేనే మార్కెట్లో ఉద్యోగ భద్రత ఉంటుందన్నారు. ఏఐ ఎంత వేగంగా విస్తరించినప్పటికీ.. శారీరక శ్రమతో కూడిన 'బ్లూ కాలర్' ఉద్యోగాలకు ఎలాంటి ముప్పు ఉండదని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ మార్కెట్లో చైనా, జపాన్, సౌత్ కొరియా దేశాల ఉత్పత్తులకు భారతదేశం, ముఖ్యంగా తెలంగాణ ప్రత్యామ్నాయంగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# 'ధరణి' తెచ్చిన తిప్పలు తప్పిస్తాం.. మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి



గత పాలకుల కాలంలో ఎన్నికలు రాగానే ఇందిరమ్మ ఇళ్ల పేరుతో బొమ్మలు చూపించి ఒట్టి కాగితాలకే పరిమితం చేశారు. కానీ మా ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలోనే రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇళ్లు మంజూరు చేసింది. ఇప్పటికే 1.25 లక్షల ఇళ్లు పూర్తి కాగా, జూన్ నాటికి మరో లక్ష ఇళ్లు సిద్ధమవుతాయి. వచ్చే జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని ఘనంగా ప్రారంభిస్తున్నాం" అని ప్రకటించారు. హైదరాబాద్‌లో బటన్ నొక్కితే ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే ప్రతి సోమవారం నిధులు జమ చేస్తున్నామన్నారు. ఇళ్లు కట్టుకునే పేదలకు ములకలపల్లి క్వారీ నుంచి నాణ్యమైన ఇసుకను ఉచితంగా అందిస్తామని చెప్పారు. గత పాలకుల హయాంలో నిరుద్యోగులను రోడ్డున పడేస్తే.. తమ ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లలో 72,000 ఉద్యోగాలు భర్తీ చేశామని, త్వరలోనే మరో కొత్త కొలువుల ప్రకటన రాబోతుందని తెలిపారు.

కాలపరిమితిలోగా భూముల కొలతలు.. పహానీల్లో పేర్లు!

సత్తుపల్లి పట్టణ పరిధిలోని 399 సర్వేనెంబర్ అంశంతో పాటు, చుట్టుపక్కల 9 గ్రామాల్లో ఉన్న దాదాపు 6,500 ఎకరాల భూ సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. పేదపల్లి, నారాయణపురం పరిసరాల్లోని 5,500 ఎకరాల పైచిలుకు భూములను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో కొలతలు (సర్వే) చేపట్టి, స్వాధీనంలో ఉన్న అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, పహానీలలో వారి పేర్లు ఎక్కించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియ వేగంగా పూర్తి కావడానికి రైతులు, స్థానికులు అధికారులకు సహకరించాలని కోరారు. పాత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన నిధుల బకాయిలు, ఇతర పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని, ఒకట్రెండు రోజుల్లోనే ఫలితాలు వస్తాయని చెప్పారు.

అటవీ అడ్డంకులు వద్దు.. రైతులకు పూర్తి రక్షణ

రుద్రాక్షపల్లి, కొకపాడు, తాళ్ళపెంట, రామచంద్రపురం, వెంకటగిరి సహా సరిహద్దుల్లోని 10-12 గ్రామాల్లో నెలకొన్న అటవీ-రెవెన్యూ భూముల వివాదాల పై మంత్రి కఠిన ఆదేశాలు జారీ చేశారు. "ఈ వర్షాకాలం ప్రారంభం అయ్యేలోపు అటవీ సరిహద్దులను కొలిచి తేల్చాలి. మిగిలిన రెవెన్యూ భూమిలో తరతరాలుగా సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే" అని మంత్రి భరోసా ఇచ్చారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు పొందిన రైతులు సాగు కోసం బోర్లు వేసుకుంటుంటే అటవీ శాఖ అధికారులు ఎక్కడా అభ్యంతరాలు పెట్టవద్దని, జిల్లా అదనపు కలెక్టర్, ఉప కలెక్టర్లు ఈ వ్యవహారాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్. ఐడీసీ చైర్మన్ మువ్వ విజయ బాబు,సత్తుపల్లి, కల్లూరు, మున్సిపల్ కమిషనర్లు, వేంసూరు, పెనుబల్లి మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీవో లు వివిధ శాఖల ప్రభుత్వాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిప్పుల కొలిమిలా తెలంగాణ..ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్.. 11 దాటితే బయటకు రావొద్దు




న్యూస్ డెస్క్, 21 మే (తెలుగు గళం ): ఎండల ప్రభావం పెరిగిపోతుండటంతో తెలంగాణ నిప్పుల కొలిమిలా మారుతోంది. ఉదయం 6గంటల నుండే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ జనాలకు చుక్కలు చూపిస్తున్నాడు. ఎండ తీవ్రత కొన్ని జిల్లాల్లో మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు వెదర్ మ్యాన్ బాలాజీ పేర్కొన్నారు. తెలంగాణలో తీవ్రమైన వడగాలులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కొన్ని జిల్లాల్లో 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు ఉండొచ్చని అంచనా వేశారు.

ఆదిలాబాద్, అసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, నిజామాబాద్, భూపాల్ పల్లి, హన్మకొండ, ములుగు, వరంగల్, జనగాం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట్, ఖమ్మం జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఈ జిల్లాల్లో 44 నుండి 47 డిగ్రీల ఉష్ణోగ్రలు ఉండే అవకాశం ఉందని, ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య బయట తిరిగితే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హైదరాబాద్ లో సైతం ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలిపారు. ఇక వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు.

# కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్ళు తెరవండి.. ధాన్యం కొనుగోళ్లపై సీఎంకు కేటీఆర్ లేఖ

మొదటి పేజీ తరువాయి

70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదు. మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదని విమర్శించారు.

దోచుకోవడంపై తప్ప పరిపాలనపై పట్టులేదు:

పెట్టుబడి సాయాన్ని వరుసగా నాలుగు సార్లు ఎగ్గొట్టినా, యూరియా కష్టాల పాలుజేసినా రైతులు అన్నింటినీ దిగమింగి పండించిన ఏ పంటను మీ ప్రభుత్వం కొనుగోలు చేసిన పాపాన పోలేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకుతోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు. అయినా కనీసం ఒక్కసారైనా మీరు ఏ ఒక్క కొనుగోలు కేంద్రం వైపు కన్నెత్తి చూసిన దాఖలా లేదు. అందుకే రైతులు మరో మార్గం కనిపించక, ఇంతకాలం కంటిపాపలా పెంచుకున్న పంటను తమ చేతులతోనే తగలబెట్టుకుంటున్నారన్నారు. ఇవాళ తెలంగాణలోని రోడ్లపై కాలిబూడిదవుతున్న ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. గత రెండు నెలలుగా రాష్ట్రంలో నిరసనలో పాల్గొనని రైతు లేడు, రాస్తారోకో జరగని రహదారి లేదు. ఈ 30 నెలల్లోనే సమైక్యరాష్ట్రం నాటి సకల కష్టాల్లో మళ్లీ రైతులను ముంచెత్తారు. ఇన్నాళ్లు సంతోషంగా సాగిన సాగును కన్నీటి సేద్యంగా మార్చారు. కష్టాల్లో కొట్టమిట్టాడుతున్న తెలంగాణ రైతుల కన్నీళ్లతో ఖాళీగా ఉన్న రిజర్వాయర్లు నిండేలా ఉన్నాయి. పగలూ రాత్రి ప్రజాసంపదను దోచుకోవడంపై తప్ప పరిపాలనపై మీకు కనీస పట్టులేకపోవడం అన్నదాతకు శాపంగా మారిందన్నారు.

ముక్కు నేలకు రాయండి: విలువైన భూములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉత్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస మీలో ఏమాత్రం కనిపించడం లేదు. రోడ్లపై జరుగుతున్న నిరసనలనుంచి తప్పించుకునేందుకు, మీ మంత్రులు హెలికాప్టర్ లో షికార్లు కొడుతున్నారు. చివరికి మీ సొంత నియోజకవర్గం కొడంగల్ లో కూడా రైతులు రోడ్డెక్కి దుమ్మెత్తి పోసే దుస్థితి వచ్చిందంటే, సాగు ఎంతటి సంక్షోభాన్ని ఎదుర్కొంటుందో అర్థం చేసుకోవచ్చు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. ఇక అడపా దడపా చేసే కొనుగోళ్లలోనూ ఒక్కోచోట 10 కిలోలకు పైగా తరుగుతీస్తే ఇక రైతులకు మిగిలేదేంటో మీరే సమాధానం చెప్పాలి. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు మీరు, మీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బోనస్ ఇచ్చే ముఖం మీ సర్కారుకు ఎలాగూ లేదని ఇప్పటికే తేలిపోయిందని చివరికి పంట కొనుగోలు కూడా చేయడం చేతకాకపోతే రాష్ట్రంలోని 60 లక్షల మంది రైతులకు మీరు క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయండి. అన్నదాతలు అడుగడుగడునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న మీ సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి సోయి కూడా లేదని తేలిపోయిందని విమర్శించారు.

కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం: కేసీఆర్ హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేసే వారని, గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సమీక్షలతో పర్యవేక్షించేవారు. కరోనా కష్టకాలంలోనూ రైతు కల్లాల వద్దకే వెళ్లి చివరి గింజ వరకూ కొని రైతుల్లో అచెంచలమైన ఆత్మవిశ్వాసాన్ని నింపారు. అలా పండుగలా సాగిన వ్యవసాయంపై మీరు పగబట్టి రైతులకు చేసిన ద్రోహం అందరికీ అర్థమైపోయిందని విమర్శించారు. రైతులు తమ పంటకు నిప్పు పెట్టుకుంటున్నా మొద్దునిద్ర వీడని ముఖ్యమంత్రిని చూసి యావత్ రైతాంగం శాపనార్థాలు పెడుతోంది. కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి తమ పంటను కాపాడుకునేందుకు చివరికి టార్పాలిన్లు కూడా సమకూర్చలేని మీ కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం. అనేక చోట్ల చెడగొట్టు వానలు పడి కళ్లముందే పంట కొట్టుకుపోతున్నా కాపాడుకోలేని నిస్సాహాయ స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.

మీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి: బీఆర్ఎస్ హయాంలో సంబురంగా సాగిన సాగును కష్టాల కడలిలో ముంచెత్తిన మీ పాపానికి ఇప్పటికే వెయ్యి మందికి పైగా రైతులు ఆత్మహత్యల పాలయ్యారు. రైతుల ఆర్థనాదాలు ఏమాత్రం వినిపించుకునే తీరిక లేని మీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి. మొత్తంగానే వ్యవసాయాన్ని పాతాళంలోకి నెట్టిన మీ దద్దమ్మ పాలనపై ఇప్పటికే రైతుల్లో తిరుగుబాటు మొదలైంది. 60 రోజులు గడిచినా కొనుగోలు కేంద్రాల్లో కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు మరణశాసనం రాసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రమంతా రైతుల నిరసనలు హోరెత్తుతున్న ఈ తరుణంలో 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలోనైనా లెంపలేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టండి. వేలాది కొనుగోలు కేంద్రాల్లో గుట్టలుగా పేరుకుపోయిన ప్రతి పంటను కొని వెంటనే రైతుల కష్టానికి ప్రతిఫలాన్ని అందించండి. అలాగే మీరు చేసిన పాపాలకు ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద కన్నుమూసిన రైతుల కుటుంబాలకు 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని లేకపోతే మీరు చరిత్రలో ఎప్పటికీ రైతు ద్రోహిగానే మిగిలిపోతారని హెచ్చరించారు.

# రైల్వే ప్రాజెక్టులపై

## కేంద్రమంత్రి అశ్వినీవైష్ణవ్‌తో కిషన్‌రెడ్డి చర్చ



ఢిల్లీ: తెలంగాణకు చెందిన రైల్వే ప్రాజెక్టుల పురోగతి గురించి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి గురువారం రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కలిసి చర్చించారు. రాష్ట్రంలోని 42 ప్రధాన రైల్వే స్టేషన్ల అభివృద్ధి గురించి సవివరంగా సమీక్షించినట్లు కిషన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. "హైదరాబాద్‌తోపాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికులకు కీలక రవాణా సౌకర్యంగా ఉన్న ఎంఎంటీఎస్ గురించి చర్చించాం. ఈ రైళ్లు నడిచే సమయాలను క్రమబద్ధీకరించడంతోపాటు, ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చొరవ తీసుకోవాలని కోరాను.

దీనిపై రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారు. అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎంఎంటీఎస్ సేవలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కొత్త రైల్వేలైన్లు, హైస్పీడ్ రైల్‌కారిడార్ పనుల పురోగతి అంశాలు కూడా చర్చకు వచ్చాయి. తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పూర్తి అంకితభావంతో పనిచేస్తోంది. రాబోయే రోజుల్లో రైల్వే నెట్‌వర్క్ పెంచడం, ప్రజలకు సౌకర్యాల కల్పనలో పూర్తిగా సహకరిస్తామని రైల్వేమంత్రి భరోసా ఇచ్చారు" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# భూముల రేట్లకు రెక్కలు..జూన్ 1 నుంచి కొత్త ధరలు

మొదటి పేజీ తరువాయి



వనస్థలిపురంలో మార్కెట్ విలువలు(గజం ధర రూ.ల్లో)

ప్రాంతం ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ప్రతిపాదితం

ఆదిత్యనగర్ రూ.20,300 రూ.40వేలు రూ.25వేలు

నేషనల్ హైవే రూ.44,900 రూ.లక్ష రూ.60వేలు

సుష్మ టు ఫంక్షన్ హాల్ రూ.26వేలు రూ.50వేలు రూ.35వేలు

పోలీస్ స్టేషన్ రూ.26వేలు రూ.50వేలు రూ.35వేలు

..దీన్ని బట్టి 25 శాతం నుంచి 50 శాతం పెరుగుతున్నట్టు అంచనా.

వనస్థలిపురంలో మార్కెట్ విలువలు(నిర్మాణాలు చ.అ.ధర రూ.ల్లో)

ప్రాంతం ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ప్రతిపాదితం

ఆదిత్యనగర్ రూ.2,500 రూ.5వేలు రూ.3వేలు

నేషనల్ హైవే రూ.4,500 రూ.6వేలు రూ.5వేలు

సుష్మ టు ఫంక్షన్ హాల్ రూ.2,500 రూ.5వేలు రూ.3వేలు

...నిర్మాణాల్లోనూ 25 శాతం వరకు పెరిగే చాన్స్ ఉంది.

సబ్ రిజిస్ట్రార్ మార్కెట్ వ్యాల్యూ(కనిష్ఠం/గరిష్ఠం) బహిరంగ వ్యాల్యూ

కాప్రా రూ.10,200/రూ.33,100 రూ.30వేలు/రూ.లక్ష

కూకట్ పల్లి రూ.29,100/రూ.44,900 రూ.80వేలు/రూ.1.5లక్షలు

ఉప్పల్ రూ.16,800/రూ.44,900 రూ.35వేలు/రూ.1.5లక్షలు

శామీర్ పేట రూ.2,300/రూ.12,600 రూ.10వేలు/రూ.30వేలు

ఘట్ కేసర్ రూ.2300/రూ.12,600 రూ.10వేలు/రూ.30వేలు

కీసర రూ.2300/రూ.6300 రూ.15వేలు/రూ.30వేలు

నారపల్లి రూ.5300/రూ.27వేలు రూ.20వేలు/రూ.65వేలు

వల్లభ్?నగర్ రూ.9200/రూ.26,700 రూ.25వేలు/రూ.75వేలు

బాలానగర్ రూ.20,300/రూ.44,900 రూ.60వేలు/రూ.1.2లక్షలు

..మార్కెట్ వ్యాల్యూ, ఓపెన్ మార్కెట్ లోని ధరలకు మధ్య తేడాలు ఉన్నాయి.

ఔటర్ టు ట్రిబుల్ ఆర్

ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ట్రిబుల్ ఆర్ మధ్య ప్రాంతంలోనూ రియల్ ఎస్టేట్ జోరుగా నడుస్తున్నది. గతేడాది మాదిరిగానే లావాదేవీలు చోటు చేసుకున్నాయని అంచనా. ఔటర్ లోపల ఖాళీస్థలాల మాటే లేదు. అందుకే ప్రధాన డెవలపర్లు ఔటర్ అవతలి వైపు ల్యాండ్ పూలింగ్ చేసి పెట్టుకున్నారు. రానున్న రోజుల్లో ట్రిబుల్ ఆర్ వరకు ప్రభుత్వం కూడా అనేక ప్రాజెక్టులను ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో ఇక్కడి భూములకు విలువ పెరిగే చాన్స్ ఉంది. అందుకే మార్కెట్ విలువలు కూడా అందుకు అనుగుణంగానే పెంచాలని ప్రతిపాదించినట్లు తెలిసింది. అలాగే అన్ని పట్టణాలకు పరిసరాల్లోనూ లావాదేవీలను బట్టి రేట్ల పెంపు ఉంటుంది. వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ పరిసరాల్లోనూ 50 శాతం వరకు పెరగవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

రేర్ లో నామమాత్రమే

ట్రిబుల్ ఆర్ తర్వాత ఉన్న ప్రాంతంలోనూ భూములకు డిమాండ్ ఉంది. అయితే ఈ ఏరియాను రూరల్ గానే చూస్తున్నారు. రాష్ట్రంలో ఎకరా ధర రూ.10లక్షలకు తక్కువగా ఎక్కడా లేదు. ప్రస్తుతం మార్కెట్ విలువ కనీసం రూ.1.5 లక్షల వరకు ఉంది. దీన్ని రూ.రెండు లక్షల వరకు చేసే అవకాశం ఉందని అధికారులు చెప్పారు.

# మా తాతను హత్య చేసింది టీడీపీ కాదా? : జగన్ సంచలన వ్యాఖ్యలు

న్యూస్ డెస్క్, 21 మే (తెలుగు గళం ): అమరావతి రాజధాని నిర్మాణాల పేరిట రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి, దోపిడీ జరుగుతోందని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పటికే రూ.1,200 కోట్లతో తాత్కాలిక అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్‌లు అందుబాటులో ఉన్నప్పటికీ.. పర్మినెంట్ పేరిట మళ్లీ కొత్తగా కడతామనడం వెనుక పెద్ద కుంభకోణం దాగి ఉందన్నారు. ఈ కొత్త నిర్మాణాల కోసం పిలిచిన టెండర్లను పాత కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని, కొత్తగా నిర్మిస్తున్న ఐదు బిల్డింగుల ఖర్చులను చూసి జనం నివ్వెరపోతున్నారని జగన్ పేర్కొన్నారు.

చదరపు అడుగుకు రూ.30 వేలా? కేసీఆర్ కూడా అవాక్కవుతారు

భవన డిజైన్ల కోసమే రూ. 401 కోట్లు తగలేశారని, ఈ ఐదు బిల్డింగుల మొత్తం అంచనా వ్యయం రూ.10,665 కోట్లుగా చూపిస్తున్నారని జగన్ మండిపడ్డారు. పాత లెక్కల ప్రకారం చదరపు అడుగుకు రూ.5 వేల లోపే ఉంటే, ఇప్పుడు కేవలం సివిల్ పనులకే రూ.20,427 చూపిస్తున్నారని.. ఫర్నీచర్, ఇంటీరియర్ కలిపితే ఇది చదరపు అడుగుకు రూ.30 వేలు దాటుతుందని జగన్ విశ్లేషించారు. ఫైవ్‌స్టార్ హంగులతో కట్టినా చదరపు అడుగుకు రూ.4,500 లోపే అవుతుందని, తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ కేవలం రూ. 615 కోట్లతో అద్భుతమైన సచివాలయం నిర్మిస్తే.. ఏపీ సెక్రటేరియట్‌కు ఇంత భారీ ఖర్చు ఎందుకని ఆయన ప్రశ్నించారు. అమరావతి కోసం ఇప్పటికే రూ. 47,387 కోట్ల అప్పు చేశారని, ఖజానా నుంచి మరో రూ. 9,200 కోట్లు ఖర్చు చేస్తూ ప్రజల వెన్ను విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.


మావిగన్ ప్రత్యామ్నాయాన్ని తట్టుకోలేకపోతున్నారు..

ఆచరణ సాధ్యం కాదని తెలిసినా చంద్రబాబు స్కామ్‌ల కోసమే ముందుకు వెళ్తున్నారని, అమరావతిలో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదపాయాలకే రూ.2 లక్షల కోట్లు ఖర్చవుతుందని జగన్ స్పష్టం చేశారు. రాష్ట్ర భవిష్యత్తును ఆలోచించే తాము అన్ని వసతులు ఉన్న 'మావిగన్' ను ప్రత్యామ్నాయ రాజధానిగా ప్రతిపాదించామని, దీనికి ప్రజల మద్దతు కూడా లభించిందని చెప్పారు. మావిగన్ పేరు చెబితేనే చంద్రబాబుకు గుండె ఆగిపోయేలా ఉందని, దాన్ని తట్టుకోలేకనే చంద్రబాబు, ఆయన మంత్రులు ఇష్టమొచ్చినట్లు బూతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తప్పులను ప్రశ్నిస్తే చంద్రబాబుకు బీపీ పెరుగుతోందని, కేసులతో ప్రతిపక్షాన్ని అణగదొక్కుతూ రాష్ట్రాన్ని 'జంగిల్ రాజ్'గా మార్చేశారని ధ్వజమెత్తారు. ఈ రెండేళ్ల బాబు పాలన ప్రోగ్రెస్ ఒక్కటే.. అది "చంద్రబాబు షూరిటీ - మోసం గ్యారంటీ" అంటూ జగన్ ఎద్దేవా చేశారు.

గొడ్డలి, గుణపాల రాజకీయం ఎవరిదో ప్రజలకు తెలుసు!

టీడీపీ నేతలు చేస్తున్న 'గొడ్డలి పోటు' విమర్శలపై జగన్ తీవ్రంగా ప్రతిస్పందించారు. "మా కుటుంబంలో ముగ్గురు హత్యా రాజకీయాలకు బలయ్యారు. మా తాత రాజారెడ్డిగారిని చంపిన హంతకులను టీడీపీ ఆఫీసులో దాచింది నిజం కాదా? వైఎస్సార్ మరణానికి ముందు అసెంబ్లీలో చంద్రబాబు మాట్లాడుతూ.. 'నువ్వు మళ్లీ అసెంబ్లీకి ఎలా వస్తావో చూస్తా' అని బెదిరించలేదా? వివేకా బాబాయ్ హత్య జరిగింది కూడా టీడీపీ పాలనలోనే" అని గుర్తుచేశారు. నాడు వంగవీటి రంగాను హత్య చేయించింది ఎవరని, ఆయన హత్య వెనుక చంద్రబాబు ఉన్నారని హరిరామ జోగయ్యే స్వయంగా చెప్పారని, ఆ కేసులో నిందితుడైన వెలగపూడి రామకృష్ణ ఇప్పటికీ టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నారని జగన్ విమర్శించారు. సొంత మామ ఎన్టీఆర్‌కే వెన్నుపోటు పొడిచి పార్టీని లాక్కున్న చంద్రబాబుకు, గొడ్డళ్లు, గుణపాలు దింపడం పుట్టినప్పటి నుంచి అలవాటని.. ఎవరిది గొడ్డలి పార్టీనో ప్రజలకు బాగా తెలుసంటూ జగన్ పదునైన వ్యాఖ్యలు చేశారు.

# 48 డిగ్రీలు దాటిన టెంపరేచర్.. జనం విలవిల..!



న్యూస్ డెస్క్, 21 మే (తెలుగు గళం ): ఎండ దెబ్బకు రాష్ట్రంలో జనాలు విలవిలలాడిపోతున్నారు. ఉదయం నుంచి భానుడు భగ్గుమంటున్నారు. దెబ్బతో జనం ఇంటి నుంచి బయటకు రావడానికి జంకిపోతున్నారు. మే రెండు వారాలు కొంత పర్వాలేదనిపించినా మూడు వారంలో మాత్రం మాడు మండిపోతోంది. బయటకు వస్తే చాలు నెత్తి సుర్రుమంటోంది. రెండు రోజులుగా ఎండలు మరింత విపరీతంగా ఉన్నాయి. 48 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం జిల్లా సరిహద్దు ప్రాంతం మండిపోతోంది. కనిగిరిలో గురువారం 48.03 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

ఇక పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 47.97 డిగ్రీలు, అచ్చంపేటలో 47.71 డిగ్రీలు, కృష్ణా జిల్లా నందివాడలో 47.61 డిగ్రీలు, ఎన్టీఆర్ జిల్లా తొర్రగూడిపాడులో 47.38 డిగ్రీలు, కంచికచర్లలో 46.71 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా బాపట్ల, ఏలూరు, మార్కాపురంలోనూ భారీగా టెంపరేచర్ పెరిగింది. మరో నాలుగు రోజుల పాటు ఎండలు మరింత ముదరనున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అంతేకాదు పలు జిల్లాలకు రెడ్, ఎల్లో అలర్ట్‌లను జారీ చేసింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటు వైద్య శాఖ సూచించింది. చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు మరియు ఎండలో పనిచేసే కూలీలు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావొద్దని వైద్యులు హెచ్చరించారు.

# సిరి రామ్ మోటార్స్‌లో చోరీ కేసు ఛేదించిన పోలీసులు..నిందితుడు అరెస్ట్




తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, మే 21: స్టేషన్ ఘనపూర్ శివారులోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ సమీపంలో ఉన్న సిరి రామ్ మోటార్స్ ఆడ్ బ్లూ డిఈఎఫ్ లిక్విడ్ షాపులో జరిగిన చోరీ కేసును ఘనపూర్ పోలీసులు ఛేదించారు. ఈ నెల 16వ తేదీ తెల్లవారుజామున ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు షాపు యజమాని బైర రామ్‌ను బెదిరించి ఒకచోట కూర్చోబెట్టి, షాపులో ఉన్న 26 ఆడ్ బ్లూ డిఈఎఫ్ లిక్విడ్ బకెట్లు, పర్సు మరియు కౌంటర్లో ఉన్న రూ. 10 వేల నగదును ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఘనపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టగా, గురువారం రోజు వాహనాల తనిఖీల సమయంలో టిజి-04-టి-6590 నంబర్ గల బొలెరో వాహనంలో వెళ్తున్న దినేష్ కుమార్ (29), రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో అతడు తన సహచరులతో కలిసి చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో పోలీసులు బొలెరో వాహనం, 26 ఆడ్ బ్లూ డిఈఎఫ్ లిక్విడ్ బకెట్లను స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు కొనసాగిస్తున్నట్లు ఘనపూర్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ వేణు తెలిపారు.

# ముఖ్యమంత్రి ప్రకటించిన కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లేదు

## జనగామ జిల్లా సిఐటియు విమర్శ

తెలుగు గళం న్యూస్ జనగామ, మే 21

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లేదని సిఐటియు జనగామ జిల్లా కమిటీ విమర్శించింది. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు నిర్ణయించాలని డిమాండ్ చేసింది. దాదాపు 14 సంవత్సరాల తరువాత కనీస వేతనాల సవరణ చేపట్టడం స్వాగతించదగ్గ పరిణామమే అయినప్పటికీ, ప్రకటించిన వేతనాలు కార్మికుల అవసరాలకు సరిపోవని పేర్కొంది. రాష్ట్రాన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలుగా విభజించి వేతనాలు నిర్ణయించడం సరైంది కాదని సిఐటియు అభిప్రాయపడింది. అలాగే అన్స్కిల్డ్, సెమిస్కిల్డ్, స్కిల్డ్, హైస్కిల్డ్ అంటూ నాలుగు విభాగాలుగా విభజించి అన్ని రంగాలకు ఒకే విధమైన వేతనాలు అమలు చేయడం వల్ల కార్మికులకు నష్టం జరుగుతుందని తెలిపింది. కరువుభత్యంపై స్పష్టత ఇవ్వకపోవడం కార్మికుల్లో ఆందోళన కలిగిస్తోందని పేర్కొంది. ప్రస్తుతం అమలులో ఉన్న జీవో నెం. 4తో పోలిస్తే కొన్ని విభాగాల్లో కొత్తగా ప్రకటించిన వేతనాలు తక్కువగా ఉన్నాయని సిఐటియు ఆరోపించింది. సెమిస్కిల్డ్ కార్మికుడికి ప్రస్తుతం రూ. 19,572 వేతనం ఉండగా, కొత్తగా రూ. 18,500 మాత్రమే ప్రకటించారని, ఇది తగ్గుదలేనని పేర్కొంది. 1948 కనీస వేతనాల చట్టం, సుప్రీంకోర్టు తీర్పులు, పెరిగిన ధరలను పరిగణలోకి తీసుకుంటే కనీస వేతనం రూ. 32 వేల వరకు రావాల్సి ఉంటుందని, అయినప్పటికీ కార్మిక సంఘాలు రూ. 26 వేల కనీస వేతనం మాత్రమే డిమాండ్ చేస్తున్నాయని తెలిపింది. ప్రభుత్వం కార్మిక సంఘాల సూచనలు పరిగణలోకి తీసుకొని ప్రకటించిన వేతనాలను సవరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు, జిల్లా కార్యదర్శి సుంచు విజయేందర్ డిమాండ్ చేశారు.

# కోర్టుకు హాజరు కాకపోవడంతో నాన్ బెయిలబుల్ వారెంట్ అమలు.. నిందితుడు అరెస్ట్

తెలుగు గళం న్యూస్ హసన్‌పర్తి, మే 21

హన్మకొండ జిల్లా హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన చోరీ కేసులో కోర్టు జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్ ను పోలీసులు అమలు చేశారు. క్రైం నం. 240/23, యు/ఎస్ 454, 380 ఐపిసి కింద నమోదైన కేసులో ప్రధాన నిందితుడు బొండా రాంరెడ్డి (38), అనంతసాగర్ గ్రామానికి చెందిన వ్యక్తిని గురువారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. పోలీసుల వివరాల ప్రకారం, 29.07.2023న అనంతసాగర్ గ్రామంలో జరిగిన చోరీ ఘటనలో నిందితుడు పిటిషనర్ ఇంటి నుంచి 1.75 తులాల నెక్లెస్, 11 గ్రాముల గోల్డ్ బిస్కెట్‌తో పాటు 25 తులాల బంగారాన్ని అపహరించినట్లు కేసు నమోదైంది. దొంగిలించిన బంగారం మొత్తం విలువ రూ. 1,85,000గా గుర్తించారు. ఈ కేసులో నిందితుడిని 31.07.2023న అరెస్ట్ చేసి పరకాల జైలుకు తరలించారు. అనంతరం కోర్టు విచారణలకు నిరంతరం హాజరు కాకపోవడంతో గౌరవ న్యాయస్థానం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఆ వారెంట్‌ను అమలు చేస్తూ హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా, కోర్టు అతడిని పరకాల ఉపజైలుకు రిమాండ్‌కు పంపింది.

# న్యూయార్క్‌లో ఆకస్మిక వరదలు.. కొట్టుకుపోయిన మహిళ.. వీడియో వైరల్



తెలుగు గళం న్యూస్ : అమెరికాలోని న్యూయార్క్ సిటీని భారీ వరదలు ముంచెత్తాయి. కుండపోత వర్షాలు కారణంగా ఆకస్మిక వరదలు సంభవించాయి. దీంతో న్యూయార్క్ నగరమంతా స్తంభించిపోయింది. క్వీన్స్, బ్రూక్లిన్‌లలో రోడ్లు నీట మునిగాయి. సబ్‌వే లైన్లు నిలిచిపోయాయి. ప్రయాణికులు చిక్కుకుపోయారు. కేవలం ఒక్క గంటలోనే కొన్ని ప్రాంతాల్లో సుమారు 5 సెంటీమీటర్ల వర్షం కురిసిందని అధికారులు తెలిపారు.

కుండపోత వర్షాలు, ఆకస్మిక వరదల కారణంగా న్యూయార్క్ నగరం స్తంభించిపోయింది. క్వీన్స్, బ్రూక్లిన్‌లలో రోడ్లు నీట మునిగిపోయాయి, సబ్‌వే లైన్లు నిలిచిపోయాయి, ప్రయాణికులు చిక్కుకుపోయారు. ఆకస్మిక వరదలు ప్రధాన రహదారులను నదుల్లా మార్చేశాయి. వాహనాలను ముంచేశాయి. నగర రవాణా వ్యవస్థ అంతటా తీవ్ర గందరగోళాన్ని సృష్టించాయి. అత్యవసర సిబ్బంది సహాయక చర్యల కోసం హడావిడి పడుతుండగా.. ఇటీవల మాన్‌హాటన్‌లో జరిగిన మరో విషాదం తర్వాత నగర మౌలిక సదుపాయాలపై విమర్శలు వస్తున్నాయి. ఇక న్యూయార్క్ నగరంలో వరద నీటిలో కొట్టుకుపోయిన మహిళ వీడియో వైరల్ అవుతోంది.

బ్రూక్లిన్, క్వీన్స్ ప్రాంతాల్లో ప్రభావం అత్యంత తీవ్రంగా కనిపించింది. వీధులు, అండర్‌పాస్‌లు వేగంగా నీటితో నిండిపోయాయి. పెరుగుతున్న వరదల్లో అనేక వాహనాలు చిక్కుకుపోవడంతో సహాయం అందే వరకు చిక్కుకుపోయిన కొందరు డ్రైవర్లు తమ కార్ల పైకప్పులపైకి ఎక్కవలసి వచ్చింది.

# రాజీవ్ గాంధీ ఆశయాలు చిరస్మరణీయం-ఎంపీ డాక్టర్ కడియం కావ్య

## హన్మకొండలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు





తెలుగు గళం న్యూస్ హనుమకొండ, మే 21

భారతరత్న, దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎంజీఎం సర్కిల్‌తో పాటు గీసుగొండ మండలం కోనాయిమాకుల వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గీసుగొండ మండలం కె. యం. టి. పీ రెసిడెన్షియల్ లేఅవుట్ గ్రామంలో రూ. 58 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మీడియాతో మాట్లాడిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునిక దిశగా నడిపించిన దూరదృష్టి గల నాయకుడని కొనియాడారు. సమాచార సాంకేతిక రంగం, టెలికాం విప్లవానికి ఆయన బలమైన పునాది వేశారని పేర్కొన్నారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించిన నాయకుడిగా రాజీవ్ గాంధీ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, మహిళా సాధికారత కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తే, బీజేపీ మత రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర



వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రజల మధ్య ఉండే నాయకుడని, భవిష్యత్తులో దేశ ప్రధానమంత్రిగా అవతరించే నాయకుడని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోం

## : కొత్తపల్లి గోరి తహశీల్దార్‌కు బీజేపీ నేతల వినతి పత్రం




తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి : రాష్ట్రంలోని ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యాన్ని నివారించాలని, తరుగు, తేమ పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టి యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కొత్తపల్లి గోరి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహశీల్దార్‌కు (ఎమ్మార్వో) వినతి పత్రం సమర్పించారు. బీజేపీ మండల అధ్యక్షులు సూదనబోయిన విష్ణు యాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణు యాదవ్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే తూకం యంత్రాలను (కాంటాలను), గూనె సంచులను (గన్ని బ్యాగులను), హమాలీలను, లారీలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చి ప్రతి గింజను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తరుగు, తేమ, తాలు పేరుతో అన్నదాతలను ఇబ్బంది పెట్టే దళారులపై, కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడుతున్న అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని, అకాల వర్షాల వల్ల పంట తడిసిపోకుండా కేంద్రాల వద్ద తార్పాలిన్లను ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ధాన్యం విక్రయించిన వెంటనే ఎలాంటి ఆలస్యం లేకుండా వారం రోజుల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద కన్నీళ్లు తుడవాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని, రైతు రోడ్డెక్కినప్పుడు తాత్కాలికంగా స్పందించడం కాకుండా, అసలు రైతు రోడ్డెక్కాల్సిన పరిస్థితి రాకుండా చూడటమే నిజమైన పరిపాలన అని హితవు పలికారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ వ్యవసాయ సంక్షోభం నుండి రైతాంగాన్ని కాపాడాలని, లేని పక్షంలో రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాడవేన రాకేష్ యాదవ్, రాచర్ల సదానందం, నెల్లి వేణు, వంగటి రాంబాబు, దెబ్బేట కుమార్, జవాజి ప్రభాకర్, నరేష్, బిల్లా రాజ్ కుమార్, రాకేష్, వీరేశం, యోగి, రమేష్, రాజు, నగేష్, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోం:రేగొండ తహశీల్దార్‌కు బీజేపీ వినతి పత్రం




తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యాన్ని నివారించాలని, మౌలిక వసతుల లేమిని అధిగమించి యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రేగొండ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహశీల్దార్‌కు (ఎమ్మార్వో) వినతి పత్రం సమర్పించారు. బీజేపీ రేగొండ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోల్సాని తిరుపతిరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెన్నంపల్లి పాపయ్య మాట్లాడుతూ, ఆరుగాలం చెమటోడ్చి కంటికి రెప్పలా కాపాడుకుంటూ పంట పండించిన రైతన్న పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల చుట్టూ వారాల తరబడి తిరుగుతూ అన్నదాతలు నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, ముందస్తు ప్రణాళిక లోపం కారణంగానే అన్నదాతలు రోడ్లపై కూర్చునే పరిస్థితి నెలకొందని ఆయన విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే తూకం యంత్రాలను (కాంటాలను), గూనె సంచులను (గన్ని బ్యాగులను), హమాలీలను, లారీలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చి ప్రతి గింజను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తరుగు, తేమ, తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టే దళారులపై, కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడుతున్న అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చి నెల రోజులు గడుస్తున్నా సేకరించకపోవడం దురదృష్టకరమని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, గన్‌రెడ్డి లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకుడు, కనిపర్తి ఉపసర్పంచ్ గుర్రం రమేష్, కౌడగానే రాకేష్, ఎస్టీ మోర్చా నాయకుడు బానోతు రాజేందర్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు పొన్నగంటి శ్రీను, పగడాల మనోహర్, గువ్వ సురేష్, పున్నం రఘు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్ పార్టీ) మహబూబాబాద్ నియెజక వర్గ ఇన్చార్జి గా గందసిరి వేణు గౌడ్

తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా



తెలంగాణ రాష్ట్రం లో 33 జిల్లాలకు తెలంగాణ రక్షణ సేన పార్టీ (టిఆర్ఎస్) స్టేట్, డిస్ట్రిక్ట్ ఇన్ ఛార్జీలను నియమించిన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్ ఛార్జీల నియామకంలో భాగంగా మహుబాబాద్ నియోజకవర్గ బాధ్యతలు నాకు అప్పగించడం కల్వకుంట్ల కవిత కి ధన్యవాదాలు తెలుపుతూ వేణు గౌడ్ మాట్లాడుతూ ఈ బాధ్యతలు నాకు పెరిగాయని పార్టీ పట్ల కష్టపడి పార్టీ కోసం పనిచేస్తానని కవితమ్మా పార్టీ కోసం ఎ నిర్ణయం తీసుకున్న కష్ట పడి పార్టీ కోసం పనిచేస్తానని తెలంగాణ రాష్ట్రం లో రాబోయే రోజుల్లో తెలంగాణ రక్షణ సేనను అధికార పార్టీలో ఉంచేందుకు మా వంతు పాత్ర ఉంటుందని ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షంగా ఉన్నామని తెలపడం జరిగింది నెల రోజుల పాటు నిర్వహించే టీఆర్ఎస్ జెండా పండుగ ను ప్రజలు విద్యార్థులు యువకులు మహిళలు విజయవంతం చేయాలని కోరారు.

# చాగంటి వెంకటయ్య దశదిన కర్మలో మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు నివాళి




తెలుగు గళం న్యూస్ ఐనవోలు/మే21

హన్మకొండ జిల్లా:ఐనవోలు మండల కేంద్రంలో నిర్వహించిన చాగంటి వెంకటయ్య దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం వంశీ, గ్రామ ఉపసర్పంచ్ బరిగెల భాస్కర్, నాయకులు చందర్ రెడ్డి, కొత్తూరి సునీల్, గడ్డం రమేష్, మాజీ ఉపసర్పంచ్ సతీష్, మాజీ ఎంపీటీసీ పుల్యాల జ్యోతి రాజిరెడ్డి, వెంకటయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది

## -- సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య

## రఘునాథ్‌పల్లి గ్రామంలో తల్లిదండ్రులు -- ఉపాధ్యాయుల సమావేశం




**తెలుగు గళం న్యూస్ జఫర్గఢ్ మే21**

జనగామ జిల్లా జఫర్గఢ్ మండలం రఘునాథ్‌పల్లి గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు -- ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాఠశాల ఉపాధ్యాయులు అధ్యక్షత వహించగా, గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్‌కు బలమైన పునాది వేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత



స్థాయికి ఎదిగి సర్పంచ్‌లుగా, ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సదాశివరావు, ఏఏపీసీ జక్కు రమ, టీచర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్లు సరస్వతి, సుగుణ, ఏఎన్ఎం సరస్వతి, సీఏస్ సునీత, ఆశా వర్కర్ రాజమణి, ఆయాలు పూలమ్మ, రాజమ్మ, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

## 40వ సారి రక్తదానం చేసిన పల్లె రాజిరెడ్డి

**తెలుగు గళం న్యూస్ జఫర్గఢ్ మే21**



ప్రాణం పోతున్నా కనికరం చూపని ఈ సమాజంలో...దేవుడిలా కదిలే మనుషులు ఇంకా ఉన్నారనే నమ్మకాన్ని నిలబెడుతున్నాడు జనగామ జిల్లా కూనూర్ గ్రామానికి చెందిన పల్లె రాజిరెడ్డి.ఆపదలో ఉన్నవారి బాధ తెలుసుకున్న వెంటనే ప్రత్యక్షమై... “నేను ఉన్నాను” అంటూ ధైర్యంగా అండగా నిలుస్తున్న ఈ యువకుడి సేవా భావం నిజంగా అభినందనీయం.స్వార్థం లేకుండా, నిస్వార్థంగా ఇతరులను ఆదుకోవాలనే అతని సంకల్పం దైవ సంకల్పంలా మారింది.హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవన్న అనే రోగికి అత్యవసరంగా ఎ పాజిటివ్ రక్తం అవసరమని తెలిసిన వెంటనే క్షణం ఆలస్యం చేయకుండా స్పందించిన పల్లె రాజిరెడ్డి, వెల్లి 40వ సారి రక్తదానం చేసి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు.“రక్తదానం మహాదానం” అనే మాటను చేతల్లో చూపిస్తూ... ఎందరో ప్రాణాలకు ఆశాకిరణంగా నిలుస్తున్న రాజిరెడ్డి సేవలకు ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పండ్ల పంపిణీ

## నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**తెలుగు గళం న్యూస్,పర్వతగిరి/మే 21**



వరంగల్ జిల్లా:పర్వతగిరి మండల కేంద్రంలో మాజీ భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వృద్ధులకు పండ్లు పంపిణీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు చేసినారు.ఈ సందర్భంగా పిన్నింటి అనిల్ రావుమాట్లాడుతూ భారతదేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో సమాచార సాంకేతిక రంగం, టెలికాం విప్లవానికి ఆయన బలమైన పునాది వేశారని పేర్కొన్నారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించిన నాయకుడిగా రాజీవ్ గాంధీ చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతు ప్రపంచ దేశాల తో పోటీ పడేలా భారత దేశాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో దేశ యువతకు దారి చూపిన నాయకుడు దివంగత రాజీవ్ గాంధీ
.

దేశంలో టెలికాం యుగానికి నాంది పలికి,కంప్యూటర్ & సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చి.

భారత్‌ను 21వ శతాబ్దంలోకి ముందుకు నడిపించి,మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించి ఎస్సి,ఎస్టి,బిసి,మైనారిటి వర్ధలా కోసం యెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ

ఎన్నో విప్లవాత్మక మార్పులతో దేశ ప్రగతికి మార్గదర్శకుడిగా నిలిచిన గొప్ప దార్శినికుడు రాజీవ్ గాంధీ అని అన్నారు.దేశ ప్రగతి కోసం ప్రాణ త్యాగాలు చేసిన గాంధీ కుటుంబనికి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు సైనికులుగా మారి రాహుల్ గాంధీ గారిని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేయలాని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చిదురు శంకర్, గడిపెల్లి మహేందర్,దారమ్సోత్ తిరుపతి,గడుధుల రవి యాధవ్,ఉప సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు,దేవస్థాన డైరెక్టర్లు, ప్యాక్స్ డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పల్లవి రాజు నాయక్ దంపతుల వివాహ వార్షికోత్సవం

**తెలుగు గళం న్యూస్ హనుమకొండ**

లంబాడీల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ప్రముఖ జర్నలిస్ట్ లావుడియా పల్లవి రాజు నాయక్ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు హనుమకొండ జిల్లా గుండ్లసింగారం గ్రామంలో ఘనంగా జరిగాయి.అనునిత్యం సమాజ సేవలో,జర్నలిజం రంగంలో చురుగ్గా ఉంటూ ప్రజల మన్ననలు పొందుతున్న పల్లవి రాజు నాయక్ దంపతుల జీవితం ఆయురారోగ్యాలు,సుఖశాంతులు,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ బంధుమిత్రులు,వివిధ రంగాల ప్రముఖులు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు అందజేశారు.ఈ సందర్భంగా బంధుమిత్రులు,ముఖ్య నాయకుల సమక్షంలో పల్లవి రాజు నాయక్ దంపతులతో కేక్ కట్ చేయించి వేడుకను ఉత్సాహంగా నిర్వహించారు.ఈ వేడుకలో మాజీ కార్పొరేటర్ లావుడియా అనుష రవి నాయక్, ప్రముఖులు పోరిక సుజాత గులాబ్ సింగ్, వనిత రవి నాథ్, బద్రి లచ్చి రామ్ నాయక్, లత వెంకటేష్, భారతి చంద్రశేఖర్, శంకర్ నాయక్, దేవ్ సింగ్ నాయక్, పర్తి నాయక్, మధు నాయక్, విమల జట్ మాల్, నారాయణ సింగ్, ధరమ్ సింగ్, జుమ్ములాల్, సర్దార్ సింగ్, మంజీ నాయక్, హేమా నాయక్, గోవర్ధన్ నాయక్, భూక్య మౌనిక మురళి నాయక్, మానస రవి నాయక్, రాణి సంతోష్, కృష్ణవేణి విఠల్ కుమార్, యామిని బాయి, పద్మ, బినీత, భారతి, వసంత, అనిత, వనిత, విజయ, బాలు రాధిక, శ్వేతా చిట్టి, అరుణ, సునీత, సునీత మోహన్, బాలమణి రాజేందర్, ఝాన్సీ యాకూబ్, స్వర్ణ వినోద్, రజిత రవీందర్, అజ్మీర వెంకటేష్, బిల్డర్ రాజు నాయక్ రాధ, రాజేశ్వరి, విజయ్ రాజేశ్వరి, రజిత కిరణ్, భవాని కిషోర్, కమల రమేష్, అనిషా పాపా, ప్రమోద్ నాయక్, విమల, వసంత, వెంకట్, రఘు, దీపిక రాజేష్, కల??యాణ్, ధన్ రాజ్ నాథ్, ధరణి, శ్రీజ, సుమ శ్రీ, జయశ్రీ, జీవన శ్రీ, సేవాగ్, హాసిని, చైతన్య రాథోడ్, అర్జున్ రాథోడ్, గీత కిరణ్, భారతి, తేజ, రజిని రవీందర్, పవన్, శివ, రవి, మనీ, వీరమ్మ, చంద్రకళ కిషన్ నాయక్, బుజ్జమ్మ లక్ష్మణ్ తదితర బంధుమిత్రులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.తమ



వివాహ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మీడియా మిత్రులకు, ప్రజాప్రతినిధులకు,బంధుమిత్రులకు, గాయకులకు, రాజకీయ మరియు వివిధ కుల సంఘాల నాయకులకు లావుడియా పల్లవి రాజు నాయక్ దంపతులు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# డిజిటల్ పద్ధతిలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

- త్వరలో ప్రతి బూత్ కు ఇద్దరి చొప్పున 283 బూత్ లకు ఇన్చార్జిల నియామకం
- నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో కోఆర్డినేషన్ కమిటీల ఏర్పాటు
- డిజిటల్ సభ్యత్వం పై బూత్ ఇన్చార్జి లకు త్వరలో శిక్షణ తరగతులు
- సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా పనిచేయాలి
- సభ్యత్వ నమోదు కార్యక్రమం అనంతరం గ్రామ ,మండల,జిల్లా కమిటీల ఏర్పాటు
- నర్సంపేట నియోజకవర్గ సభ్యత్వం నమోదు కార్యక్రమం పరిశీలకులుగా మాజీ ఎమ్మెల్యే

**ముతిరెడ్డి యాదగిరి రెడ్డి నియామకం**



**తెలుగు గళం న్యూస్ నర్సంపేట మే 21**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మరియు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. అందులో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ డిజిటల్ ఆన్లైన్ పద్ధతిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరలో చేపట్టబోతున్నది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 283 భూతులకు గాను ప్రతి బూత్ కు ఇద్దరు చొప్పున ఇన్చార్జిలను నియమించి త్వరలో వాళ్లకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టబోతున్నాము సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించుటకుగాను అన్ని మండలాలలో మండల స్థాయి కోఆర్డినేషన్ ,సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తున్నాము కోఆర్డినేషన్ కమిటీ ద్వారా ఆన్లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం పర్యవేక్షించబడుతుంది సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సూచించారు.పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం అనంతరం అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలను, మండల కమిటీలను మరియు జిల్లా కమిటీలను కూడా రాష్ట్ర పార్టీ ఏర్పాటు చేయబోతున్నది నూతనంగా ఏర్పాటు చేయబోయి కమిటీలలో క్రియాశీలంకంగా పనిచేసే కార్యకర్తలకు యువతకు పెద్దపీటా వేయనున్నట్లు తెలిపారు.

# పర్వతగిరి & కల్లెడ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు తనిఖీ

## ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్

**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/మే 21**



వరంగల్ జిల్లా:పర్వతగిరి,కల్లెడ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పని ప్రదేశాలను సందర్శించి కూలీల హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు.ప్రతి గ్రామంలో రోజూ 250 మంది కూలీలు తప్పనిసరిగా పనికి హాజరుకావాలి.ఎండలు తీవ్రంగా పెరుగుతున్నందున ఉదయం 6 గంటలకు పనులు ప్రారంభించి 10 గంటల వరకు మాత్రమే పని చేయాలి.కొలతల ప్రకారం నాణ్యతతో పనులు పూర్తి చేయాలి.

పని ప్రదేశాల్లో కూలీలకు నీడ, మంచినీరు, మెడికల్ కిట్‌లి సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలి.వేసవి జాగ్రత్తలు:

“అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో కూలీలు తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.పని చేసే సమయంలో తరచూ నీరు తాగాలి, తలపై గుడ్డ లేదా టోపీ ధరించాలి. మధ్యమధ్యలో విశ్రాంతి తీసుకోవాలి.అవసరమైతే ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవడం ద్వారా నీరసం, అలసటను నివారించవచ్చు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు” అని ఎంపీడీఓ శంకర్ నాయక్ సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు,ఫీల్డ్ అసిస్టెంట్లు లింగమూర్తి, సాయిలు,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ప్రతి రోజు ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## వర్ధన్నపేట మాజీ అరూరి రమేష్



**తెలుగు గళం న్యూస్,పర్వతగిరి/మే 21**

వరంగల్ జిల్లా :ప్రతి రోజు ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఒక ప్రకటనలో సూచించారు

ఉదయం నుంచే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని తెలిపారు.

రోజుకు తగినంత నీరు తాగుతూ, పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ, తేలికపాటి దుస్తులు ఉపయోగించాలి.

పండ్లు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి చల్లని ఆహార పదార్థాలు తీసుకోవాలి.

తలనొప్పి, నీరసం, వాంతులు, శరీరం ఎక్కువ వేడెక్కడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

జాగ్రత్తగా ఉండండి ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మహాన్యూస్ చైర్మన్ వంశీకృష్ణపై కేసు నమోదు చేయాలి

## పర్వతగిరి పోలీస్ స్టేషన్‌లో స్వేరోస్ ఫిర్యాదు



**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/మే 21**

వరంగల్ జిల్లా:పర్వతగిరి,మాజీ ఐపీఎస్,గురుకులాల మాజీ కార్యదర్శి, స్వేరోస్ ఫౌండర్ చైర్మన్ డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుమారులపై అసత్య ప్రచారం చేసిన మహాన్యూస్ చైర్మన్ వంశీకృష్ణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్వేరోస్ నాయకులు పర్వతగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్, అధికార ప్రతినిధి గారె జయరాజ్ పోలీసులకు ఫిర్యాదు అందజేశారు.

ఫిర్యాదు సారాంశం : డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను రాజకీయంగా ఎదుర్కోలేని కొందరి ప్రోత్బలంతో కక్షపూరితంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుమారులు మంచివారేనా?అంటూ మహాన్యూస్ పోల్ నిర్వహించిందని,ఇది వ్యక్తిగతంగా కించపరిచే చర్య అని స్వేరోస్ నేతలు ఆరోపించారు.

స్వేరోస్ నేతల వ్యాఖ్యలు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై బురద జల్లే ప్రయత్నం చేయడం ఆకాశం మీద ఉమ్మి వేయడమే.ఆయన కుటుంబం మహనీయుల ఆలోచనా విధానాల్లో నడిచే కుటుంబం. భూతద్దం పెట్టి వెతికినా వారి జీవితాల్లో చిన్న తప్పు కూడా దొరకదు.చదువు ద్వారానే జీవితాలు మారుతాయని నమ్మే కుటుంబం అది.పేద విద్యార్థులకు నిరంతరం సహాయం చేయడమే వారి ధ్యేయం. వారి గురించి తెలుసుకోవాలంటే సహాయం పొందిన వేలాది మంది పేద బిడ్డలను అడగండి” అని కందికట్ల ప్రవీణ్, గారె జయరాజ్ అన్నారు.

ఇంకోసారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుటుంబం జోలికి వస్తే గతంలో మహాన్యూస్ ఛానల్‌పై తెలిపినట్లుగా స్వేరోలు తీవ్ర నిరసన తెలుపుతారు. ఆ తీవ్రతను మహాన్యూస్ యాజమాన్యం తట్టుకోలేదు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ భద్రాద్రి జోనల్ నాయకులు జంగిలి యాకయ్య, పర్వతగిరి మండల నాయకులు విజయ్, దినేష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం,
22 మే 2026

తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక



# కాళేశ్వర తీరాన పుష్కర వైభవం

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన సరస్వతీ అంత్య పుష్కరాలు









**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కాళేశ్వరం**

దక్షిణాది రాష్ట్రాల్లోనే అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రంగా,త్రివేణి సంగమ తీరంగా విరాజిల్లుతున్న కాళేశ్వరం వేద మంత్రోచ్ఛారణలతో మారుమ్రోగింది.అంతర్వాహినిగా ప్రవహిస్తున్న చదువుల తల్లి సరస్వతీ నది అంత్య పుష్కర మహోత్సవాలు గురువారం ఉదయం అత్యంత వైభవంగా,ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రారంభమయ్యాయి.ఇప్పటివరకు కేవలం సాంప్రదాయాలకే పరిమితమైన సరస్వతీ అంత్య పుష్కరాలను ఈసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా,అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఇందుకోసం రూ.30.63 కోట్ల నిధులను కేటాయించి,సర్వాంగ సుందరంగా క్షేత్రాన్ని తీర్చిదిద్దింది.

వేదోక్తంగా అంకురార్పణ – కంచి పీఠాధిపతి తొలి పుణ్యస్నానం:

గోదావరి, ప్రాణహిత నదులు కలిసే ఈ పవిత్ర సంగమ క్షేత్రంలో సరస్వతీ నది అంతర్వాహినిగా ప్రవహించే ప్రాంతంలో (గోదావరి పుష్కరాల వీఐపీ ఘాట్) గురువారం వేకువజామునే పుష్కరుడిని ఆహ్వానించే కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.శుభ ముహూర్తమైన ఉదయం 5 గంటల 43 నిమిషాలకు వేద పండితులు ప్రథమ పూజ్యుడైన విఘ్నేశ్వరునికి గణపతి పూజలు నిర్వహించి,అంత్య పుష్కర వేడుకలకు ఘనంగా అంకురార్పణ చేశారు.ఈ అరుదైన ఘట్టంలో కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారు త్రివేణి సంగమ పవిత్ర జలాల్లో తొలి పుష్కర స్నానాన్ని ఆచరించి,పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆయన సరస్వతీ నదికి ప్రత్యేక పూజలు మరియు హారతి కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం కంచి శ్రీచరణులు క్షేత్రంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని, శ్రీ శుభానంద దేవి అమ్మవారిని, శ్రీ జ్ఞాన సరస్వతీ మాతను దర్శించుకుని ప్రత్యేక అర్చనలు చేశారు.

తరలివచ్చిన ప్రముఖులు – మంత్రుల పుణ్యస్నానాలు

ఈ చారిత్రక ప్రారంభోత్సవ వేడుకలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తన సతీమణి, దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్‌లతో కలిసి పాల్గొన్నారు.అలాగే రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు,ధార్మిక సలహాదారు గోవింద హరి, ట్రేడింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,రంగారెడ్డి శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పవిత్ర సంగమ ఘాట్ వద్ద పుష్కర స్నానాలు ఆచరించి, మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్,ఎస్పీ నేతృత్వంలోని అధికార యంత్రాంగం రాత్రింబగళ్లు శ్రమించి భక్తులకు అద్భుతమైన ఏర్పాట్లు చేసిందని ప్రశంసించారు.దేశ,రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు భారీగా విచ్చేసి పుష్కర స్నానాలు ఆచరించాలని, చదువుల తల్లి దీవెనలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

గవర్నర్ దంపతులకు ఘన స్వాగతం

పుష్కరాల తొలిరోజే రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తన సతీమణితో కలిసి కాళేశ్వరం క్షేత్రానికి చేరుకున్నారు.వారికి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా రక్షకభటకారిణి (ఎస్పీ) సంకీర్త్ ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం గవర్నర్ దంపతులు కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారిని దర్శించుకుని,ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం సాయంత్రం వేళ గవర్నర్ దంపతులు పవిత్ర నదీ తీరంలో పుష్కర స్నానం ఆచరించనున్నారు.ఈ 12 రోజుల పాటు ప్రతిరోజూ దేశంలోని వివిధ ప్రముఖ పీఠాల స్వామీజీలు ఇక్కడ పుణ్యస్నానాలు చేయనున్నారు.





భక్తుల కోసం పకడ్బందీ ఏర్పాట్లు–ఎండల నుండి ఉపశమనం

పుష్కరాలు ప్రారంభం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు త్రివేణి సంగమ తీరానికి వేలాదిగా తరలివస్తున్నారు. రాబోయే రోజుల్లో సుమారు 30 నుండి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ప్రస్తుత తీవ్రమైన ఎండలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు చల్లదనం కల్పించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వినూత్న చర్యలు చేపట్టారు.ఘాట్లకు వెళ్లే మార్గాల్లో చలువ పందిళ్లు, కాళ్లకు వేడి తగలకుండా తాటి చాపలు పరచడంతో పాటు ప్రత్యేకంగా 'మిస్ట్ ఫాగ్ స్ప్రింక్లర్ల' ద్వారా భక్తులపై చల్లటి నీటి జల్లులు కురిపిస్తున్నారు.ప్రతి ఒక్కరికీ తాగునీరు, మజ్జిగ, జీవన రక్షక ఔషధాల (ఓఆర్ఎస్) ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు.దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ. 1.20 కోట్లతో ప్రత్యేక ప్రదర్శనశాలను (మ్యూజియం) ఏర్పాటు చేయగా,రూ. 30 లక్షలతో ఇక్కడి నాగేంద్రస్వామి ఆలయాన్ని పునర్నిర్మించారు.తాత్కాలిక బస్టాండ్ల నుండి ఘాట్ల వరకు భక్తులను ఉచితంగా చేరవేసేందుకు 90 ప్రయాణ బస్సులను (షటిల్ బస్సులను) నడుపుతున్నారు.సుమారు లక్షా 70 వేల వాహనాల కోసం 245 ఎకరాల విస్తీర్ణంలో 23 పార్కింగ్ కేంద్రాలను సర్వసౌకర్యాలతో సిద్ధం చేశారు.



కట్టుదిట్టమైన భద్రత – రక్షణ చర్యలు

భక్తుల రక్షణ కోసం, నది లోపలికి ఎవరూ వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డులను, రక్షణ కంచెలను ఏర్పాటు చేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పహారా కోసం 50 మంది ప్రత్యేక శిక్షణ పొందిన గజ ఈతగాళ్లను, సేఫ్టీ బోట్లను, లైఫ్ రింగులను, రాష్ట్ర విపత్తు స్పందన దళాలను (ఎస్డీఆర్ఎఫ్) రంగంలోకి దించారు.క్షేత్ర పరిసరాలలో నిఘా కోసం 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించారు.భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి,శాంతిభద్రతల పరిరక్షణకు గాను 2,500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.అలాగే 23 జోన్లలో 300 మంది వైద్య సిబ్బందితో అత్యవసర చికిత్సా శిబిరాలను, అంబులెన్సులను సిద్ధంగా ఉంచారు. మహాదేవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రధాన రెఫరల్ ఆసుపత్రిగా మార్చారు.పరిసరాల పరిశుభ్రత కోసం 300 మంది పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారు.ఈ 12 రోజుల పాటు భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని,భక్తులు అధికారుల సూచనలు పాటిస్తూ జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ రాహుల్ శర్మ విజ్ఞప్తి చేశారు.













# ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బాల బదిలీ.




## బాలాకు ఆత్మీయ వీడుకోలు పలికిన సెర్ప్ ఉద్యోగులు

తెలుగు గళం న్యూస్, ఐనవోలు/ మే21

హన్మకొండ జిల్లాలోని ఐనవోలు మండలం పంతిని గ్రామంలో గల ఇండియన్ బ్యాంక్ లో మేనేజర్ గా విధులు నిర్వర్తిస్తున్న బాలా కు కృష్ణాజిల్లాలోని బందర్ సమీపంలోని కోసూరు బ్రాంచ్ కి బదిలీ చేస్తూ హైదరాబాద్ (ఆంధ్ర తెలంగాణ) ఫీల్డ్ జనరల్ మేనేజర్ కార్యాలయం నుండి గురువారం ఉత్తర్వులు అందినట్లు మేనేజర్ బాల తెలిపారు. మేనేజర్ బాల శుక్రవారం విధుల నుండి రిలీవ్ అవుతున్నట్లు సమాచారం అందుకున్న వరంగల్ జిల్లాలోని పర్వతగిరి వర్ధన్నపేట, హన్మకొండ జిల్లాలోని ఐనవోలు మండలాల సెర్ప్ ఉద్యోగులు, గ్రామైక్య సంఘాల ప్రతినిధులు, వివో ఏలు పంతిని గ్రామానికి చేరుకొని మేనేజర్ బాలాకు ఆత్మీయ వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా పూలబోకినందించి పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిసి గోలి కొమురయ్య మాట్లాడుతూ... బాల మేనేజర్ గా 3 సంవత్సరాలలో కాలంలో బ్యాంకు ఖాతాదారులకు స్వయం సహాయక బృందాలకు సభ్యులతో మమేకమై ఎనలేని సేవలు అందించారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. మేనేజర్ బాల చేసిన సేవలకు పంతిని బ్రాంచ్ కి 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పురస్కారం లభించిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఏపీఎం సురేష్, సీసీ ధనుంజయ, వివో లీడర్లు మదూరు జ్యోతి సట్ల లక్ష్మీ భవాని ఫరీదా బేగం వివోఏలు కోదాటి మంజుల సంతోష, సంధ్య రాజయ్య జ్యోతి వివో ల కార్యనిర్వాహక సభ్యులు మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



తెలుగు గళం:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన విశేష సేవలను స్మరించుకున్న ఆయన, యువతకు నిరంతర స్ఫూర్తిగా నిలిచిన రాజీవ్ గాంధీ ఆశయాలను అందరూ ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అనంతరం, మూటకొండూరు మండల కేంద్రంలో కూడా ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆత్మకూరు మండల కేంద్రంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్వయంగా పరిశీలించారు. పనులను మరింత వేగవంతం చేయాలని, ఎక్కడా రాజీ పడకుండా రోడ్డును అత్యంత నాణ్యతతో నిర్మించాలని సంబంధిత గుత్తేదారుకు ఆయన స్పష్టమైన సూచనలు చేశారు.

# అర్బన్ చాలెంజ్ ఫండ్‌లో వరంగల్‌కు రూ.4,674 కోట్లు

## : వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

### కేంద్రం మంజూరుతో నగరాభివృద్ధికి భారీ ఊతం

తెలుగు గళం న్యూస్ హన్మకొండ మే21

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద వరంగల్ నగరానికి రూ.4,674 కోట్ల భారీ నిధులు మంజూరైనట్లు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. తెలంగాణకు ఆమోదమైన మూడు ప్రాజెక్టులకు మొత్తం రూ.5,681 కోట్లు కేటాయించగా, అందులో అత్యధిక భాగం వరంగల్‌కే దక్కడం రాష్ట్ర ప్రభుత్వ కృషికి నిదర్శనమని ఎంపీ పేర్కొన్నారు. ఈ నిధులతో నగరంలో డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, వరద నివారణ పనులు, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ ప్రాజెక్టులు అమల్లోకి వస్తే వరంగల్ నగర రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, ప్రజలకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం వద్ద సమర్థవంతంగా ప్రతిపాదనలు ఉంచి ఈ నిధులు సాధించిందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.పట్టణాభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి ఫలితంగానే వరంగల్‌కు ఈ స్థాయి నిధులు లభించడం జరిగిందన్నారు. ప్రాజెక్టుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 50 శాతం నిధులు సమకూర్చనున్నాయని, మిగతా భాగం హడ్కో రుణాల ద్వారా సమీకరించనున్నట్లు అధికారులు తెలిపారు.పనులు పూర్తయిన తర్వాత వరంగల్ ఆధునిక నగరంగా రూపుదిద్దుకోనుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.



# 23వ తేదీన యాదగిరిగుట్టలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



తెలుగు గళం:యాదగిరిగుట్ట దేవస్థానంలో ఈనెల 23వ తేదీన పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయనున్నామని యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భవాని శంకర్ తెలిపారు గురువారం ఆయన దేవస్థానం ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈనెల 23వ తేదీన పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేవిధంగా కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారు రానున్నారని ఆయన తెలిపారు . టెంపుల్ సిటీలో వేద పాఠశాల అదేవిధంగా స్వామివారి కొండపైకి వెళ్లే మార్గంలో వైకుంఠ ద్వారం నుండి కొండపైకి వచ్చు మెట్ల మార్గంలో షెడ్డు కొండపైన నిత్య కళ్యాణ మండపం లిఫ్ట్ వద్ద మెట్ల మార్గం విష్ణు పుష్కరిణి ఎదురుగా దీక్షపరుల భవనం తదితర అభివృద్ధి కార్యక్రమాలకు వారు శంకుస్థాపన చేస్తారని తెలిపారు ఈనెల 22వ తేదీ మధ్యాహ్నం కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారు యాదగిరిగుట్ట చేరుకొని పలు ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొంటారని వివరించారు ఎందుకు సంబంధించిన ఏర్పాట్లను ఇప్పటికే పెద్ద ఎత్తున చేపట్టామని తెలిపారు ముఖ్యమంత్రి రానున్న 23వ తేదీన దేవస్థానంలో ప్రతినిత్యం వచ్చే భక్తులకు స్థానికులకు కొంత అసౌకర్యం కలుగుతుందని వారు తమకు సహకరించాలని ఈవో కోరారు 22వ తేదీన కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం కళావేదిక వద్ద 24 మంది వేద పండితులతో చతుర్వేద పారాయణం కార్యక్రమంలో పాల్గొంటారని అనంతరం భక్తులను స్థానికులను ఉద్దేశించి అనుగ్రహభాషన చేస్తారని ఈవో వివరించారు ఈ అభివృద్ధి పనులకు సుమారు 100 కోట్ల రూపాయలకు పైగా నిధులు ఖర్చవుతాయని వాటిని దేవస్థానం దాతలు ప్రభుత్వ నుండి ఉమ్మడిగా సేకరించిన నిధులతో ఈ కార్యక్రమాల నిర్వహిస్తామని తెలిపారు సకాలంలో ఈ కార్యక్రమాలన్నింటిని పూర్తిచేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ఈవో భవనశంకర్ చెప్పారు ఆయన వెంట డివో నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు

# జర్నలిస్టుల అక్రిడిటియేషన్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

## : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



తెలుగు గళం న్యూస్ జనగామ, మే 21

జిల్లాలో 2026-2028 సంవత్సరానికి సంబంధించిన మీడియా అక్రిడిటియేషన్ కార్డుల జారీ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పూర్తి పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటియేషన్ కమిటీ చైర్మన్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.గురువారం, జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియపై జిల్లా మీడియా అక్రిడిటియేషన్ కమిటీ సమన్వయ సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన కమిటీ సభ్యులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం, జిల్లాలో అక్రిడిటియేషన్ కోసం వచ్చిన దరఖాస్తుల సంఖ్య, వాటి పరిశీలన విధానం గురించి జిల్లా పౌరసంబంధాల అధికారి (డీపీఆర్ఓ) ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కీలక ఆదేశాలు జారీ చేశారు:

నిజమైన జర్నలిస్టులకే కార్డులు: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హత కలిగిన నిజమైన జర్నలిస్టులకే అక్రిడిటియేషన్ కార్డులు మంజూరు చేయాలని స్పష్టం చేశారు.

పరిశీలన ప్రమాణాలు: దరఖాస్తుదారుల వృత్తి ప్రమాణాలు, వారి పని అనుభవం, మరియు సదరు మీడియా సంస్థ గుర్తింపు వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు.

మీడియా బాధ్యత: ప్రజాస్వామ్యంలో మీడియా అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని, సమాజానికి ఉపయోగపడే నిజమైన, నమ్మకమైన సమాచారాన్ని ప్రజలకు అందించాలని కోరారు. జిల్లా ప్రగతిలో మీడియా ప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

వేగవంతమైన పంపిణీ: అక్రిడిటియేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని, ఈ ప్రక్రియలోని ప్రతి దశలోనూ పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమన్వయ సమావేశంలో డీపీఆర్ఓ బండి పల్లవి, డీఎం ఆర్టీసీ స్వాతి, జిల్లా అక్రిడిటియేషన్ కమిటీ సభ్యులు ఈ. మల్లా రెడ్డి, ఎస్. బిక్షపతి, యూ. నరేందర్, కె.కిరణ్ కుమార్, వి. మధు, జాల రమేష్, యూ. మహేష్, నీల నరేష్ బాబు, అబిద్ ఫైసల్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.



# పిట్లంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం

తెలుగు గళం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మే 21: పిట్లం మండల కేంద్రంలో మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, పిట్లం గ్రామ సర్పంచ్, కుమ్మరి చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, రామ్ రెడ్డి, బుడాల నవీన్ కుమార్, సహకార సంఘం అధ్యక్షుడు శపతం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సైకిల్ యాత్ర

## మూటకొండూరు మండలంలో అభివృద్ధి పనుల పరిశీలన

తెలుగు గళం:యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం నుండి మూటకొండూరు మండలం వరకు పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సైకిల్ యాత్ర చేపట్టారు. ప్రజా సమస్యలపై తనదైన శైలిలో స్పందిస్తూ, సామాన్య ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంగా ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైకిల్ యాత్ర అనంతరం మూటకొండూరు మండలంలోని పలు ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతుల కష్టానికి తగిన గౌరవం దక్కేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం మరియు తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పనులను పరిశీలించి, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం మరియు ప్రాంత అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.



రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు

భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మూటకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.యువతకు స్ఫూర్తిగా నిలిచిన రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# జొన్నల కొనుగోలు కేంద్రం వద్ద రైతుల బైఠాయింపు




తెలుగు గళం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మే 21: పిట్లం మండలంలోని రాంపూర్ జొన్నల కొనుగోలు కేంద్రం వద్ద రైతులు గురువారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. జొన్నల కొనుగోలు ప్రక్రియను ఎలాంటి బేషరతులు లేకుండా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి ఎకరానికి 10 క్వింటాళ్ల పరిమితిని రద్దు చేసి, 20 క్వింటాళ్ల కొనుగోలు జీవోను అమలు చేయాలని రైతులు కోరారు. దిగుబడి ఎక్కువగా వచ్చినప్పటికీ పరిమితి కారణంగా రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే పూర్తి స్థాయిలో జొన్నలను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి నాయకులు రవీందర్ నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల క్యాంపెయిన్



భీమునిపట్నం ,మే 21 : విశాఖపట్నం జిల్లా దాకమర్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేరికలను పెంచడమే లక్ష్యంగా ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి, పాఠశాల కీర్తిని చాటిన విద్యార్థుల చిత్రాలతో కూడిన భారీ ఫ్లెక్సీతో ఉపాధ్యాయులు, అధికారులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు శివరాణి, శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, కార్పొరేట్ స్థాయి వసతులు ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ దాకమర్రి ప్రధానోపాధ్యాయురాలు హిమబిందు, ఎస్ఎంసీ చైర్మన్ కామేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా గ్రామస్థులు అభినందించారు.

## మహానాడు విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి

### టీడీపీ శ్రేణులకు హోంమంత్రి అనిత దిశానిర్దేశం



అనకాపల్లి జిల్లా,నక్కపల్లి, మే 21: పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లిలోని మంత్రి నివాసంలో హోంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. మహానాడు నిర్వహణపై టీడీపీ శ్రేణులకు ఆమె దిశానిర్దేశం చేశారు.

మహానాడును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రతి నాయకుడు సమన్వయంతో పనిచేయాలని హోంమంత్రి సూచించారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా మహానాడు నిర్వహించామని, ఈసారి మరింత ఉత్సాహంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా తాను 50 శాతం వాహన వినియోగాన్ని తగ్గించుకున్నానని తెలిపారు. ప్రతి శుక్రవారం వాహనాలను ఉపయోగించకుండా తమ పనులను నిర్వహించేలా నాయకులు, కార్యకర్తలు ముందుకు రావాలని సూచించారు.

ఈసారి మహానాడును ఆన్లైన్ విధానంలో వినూత్నంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. క్లస్టర్ ప్రాతిపదికన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. మహానాడుకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పసుపు రంగు షర్టులు ధరించాలని సూచించారు.

గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేసి మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీలైనంత వరకు కళ్యాణ మండపాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణంలో మహానాడు జరగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

మహానాడుకు హాజరయ్యే నాయకులు, కార్యకర్తలకు భోజనం, స్నాక్స్‌తో పాటు ఇతర సౌకర్యాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని హోంమంత్రి అనిత ఆదేశించారు.

## పెన్నబద్వేల్ గ్రామంలో తాగునీటి సమస్య

### అధికారులకు ఖాళీ బిందెలతో స్వాగతం పలికిన గ్రామస్తులు



నెల్లూరు జిల్లా కలువాయి (తెలుగు గళం ): –నెల్లూరు జిల్లా కలువాయి మండలంలోని పెన్నబద్వేల్ గ్రామంలో జిల్లా వాసులు వేసవి తాపాన్ని తట్టుకోనేందుకు అందరూ ఆ గ్రామానికి వెళ్తుంటే ఆ గ్రామంలోని ప్రజలు గుక్కెడు నీటికోసం గత నాలుగు సంవత్సరాలనుండి ఎదురు చూస్తున్నారు,నెల్లూరు జిల్లా కలువాయి మండలం పెన్నబద్దెవోలు ఎస్ సి కాలనీలో త్రాగు నీటి ఏద్దడి నెలకొంది,గత ప్రభుత్వంలో 2సంవత్సరాలు త్రాగు నీరు లేక అనేక ఇబ్బందులు పడ్డామని కూటమి ప్రభుత్వం లో అయినా కష్టాలు తిరుతాయని బావించామని నేటికీ త్రాగు నీటి కష్టాలు మాత్రం తీరడం లేదని యస్ సి కాలని మహిళలు వాపోయారు, వన్ మంత్ వన్ విలేజ్ ప్రోగ్రాం కు వచ్చిన అధికారులకు మహిళలు కాళీ బిందెలతో స్వాగత మిచ్చారు,రెండు నెలల కింద ఇదే కార్యక్రమంలో అర్జీలు ఇచ్చామని ఇప్పటికి ఆ సమస్య తీర్చలేదన్నారు,ఎన్ని సార్లు అధికారుల చుట్టు తిరిగిన ప్రయోజనం లేదని అన్నారు.

## అభినయ్ దర్శన్ జైలు కి తరలింపు



పాడేరు (తెలుగు గళం ):అల్లూరి జిల్లాలో సంచలనం సృష్టించిన భరోసా పార్టీ అధ్యక్షుడు పాస్టర్ అభినయ దర్శన్ కు 14 రోజులు రిమాండ్ విధించిన నర్సీపట్నం న్యాయమూర్తి.... ఆయనను బుధవారం రాత్రి నర్సీపట్నం న్యాయస్థానానికి తీసుకువచ్చారు. మిగిలిన ఏడుగురు ముద్దాయిలకు స్టేషన్ బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అభినయ దర్శన్ను నర్సీపట్నం సబ్ జైలుకు తరలించారు.

## రైతు రాజయ్య మృతికి ప్రభుత్వమే కారణం

## : పద్మా దేవేందర్ రెడ్డి



తెలుగు గళం : రైతు రాజయ్య మృతి బాధాకరమని మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. శంకరంపేట్ మండలం అంబాజీపేట గ్రామానికి చెందిన రైతు రాజయ్య వడ్లు కొనుగోలు కాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పద్మా దేవేందర్ రెడ్డి గురువారం మండల నాయకులతో కలిసి గ్రామానికి చేరుకొని రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అనంతరం మెదక్ జిల్లా ఆస్పత్రి మార్చురీ గదిలో ఉన్న రాజయ్య మృతదేహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వడ్లు కొనుగోలు కాకపోవడం, అప్పులు ఎలా తీర్చాలో తెలియక రాజయ్య తీవ్ర ఆవేదనకు గురై ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు.

రైతుల సమస్యలను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రాజయ్య మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మెదక్ జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, నాయకులు ప్రభాకర్, పడాల శ్రీనివాస్, మల్లుపల్లి సర్పంచ్ నరేష్,తదితరులు ఉన్నారు.

## రాపూరు మండలం గోనుపల్లిలో పల్లె పల్లె వీక్షణ



నెల్లూరు జిల్లా రాపూరు(తెలుగు గళం ):–నెల్లూరు జిల్లా రాపూరు మండలం గోనుపల్లి గ్రామంలో ఒక కోటి రూపాయల వ్యయంతో జలజీవన్ మిషన్ కింద ఏడు ట్యాంకులను మరమ్మత్తులకు చర్యలు చేపట్టడం జరిగిందని..రాపూరు మండలంలోని పలు గ్రామాలు వర్షాధార ప్రాంతాలు అయినందున మంచినీటి వసతికి మరియు సాగునీటి వసతికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగింది.క్షేత్రస్థాయిలో గ్రామంలో పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరీక్షరించడమే ముఖ్య ఉద్దేశంతో పల్లె విక్షణం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. .వెంకటగిరి నియోజకవర్గంలోని నెల్లూరు జిల్లాకు సంబంధించిన పలు మండలాల అభివృద్ధికి జిల్లా కలెక్టర్ 20 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.రాపూరు మండలం గోనుపల్లి గ్రామంలో 9 లక్షల 49 వేలతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు.. రాపూరు మండలం సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఈ రోజే పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. గురువారం పల్లె వీక్షణం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి ఉపాధిహామీ పనులు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా సిసి రోడ్ల పరిశీలన, మంచినీటి సరఫరా నమూనాలను ప్రత్యేకంగా పరీక్షించి సంతృప్తి చెందారు. స్థానికులుతో ముచ్చటించి పంచాయతీ వారు చెత్తని సేకరిస్తున్నారా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోనుపల్లి లోని అంగన్వాడీ ప్రైమరీ స్కూల్లో విద్యార్థుల లతో ముచ్చటించి వారి నుండి సమాధానాలు రాబట్టారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం రైతు భరోసా కేంద్రంలో ఛాంపియన్ రైతులను అభినందించి పలువురికి ౹ావీణాఖ కిట్లను అందచేశారు. సచివాలయం సందర్శించి అక్కడ అందిస్తున్న సేవల గురించి ఆడిగితెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించారు..అనంతరం సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తదుపరి పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ స్థానికులు సూచించిన పలు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గోనుపల్లి గ్రామాన్ని 100% సిసి రోడ్లతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ అంగన్వాడీ ప్రైమరీ స్కూలు బాగా పనిచేస్తున్నదని ఆయన కొనియాడారు. మండలంలోని 7 చెరువులను కోటి రూపాయలు జలజీవిని మిషన్ కింద అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఘన వ్యర్థాల నుండి సంపద తయారీ కేంద్రం పనితీరు బాగుందని అక్కడే ఫర్టిలైజర్స్ కూడా తయారు చేస్తున్నారన్నారు. కెమికల్ ఫ్రీ ఎరువులు ఉత్పత్తి అవుతున్నాయి అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఏర్పాటు చేసిన సిసి రోడ్డు నాణ్యత బాగుందని తెలిపారు.

.కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల,ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి డిఆర్డిఏ తరఫున 49 మందికి 7 లక్షల 39 వేల రూపాయలు విలువచేసే సెల్ఫోన్లను సిబ్బందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి నాగ అనూష, డిపిఓ వసుమతి, డి ఆర్ డి ఎ నాగరాజుకుమారి, జిల్లా వైద్య శాఖ అధికారి సుజాత, మత్స్యశాఖ అధికారి శాంతి మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పాక చెరువుకు మహర్దశ

### రూ 20 లక్షలతో జల సంరక్షణ పనులు వేగవంతం .... పునరుద్ధరణ




అనకాపల్లి, మే 21(తెలుగు గళం ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ విజయ్ క్రిష్ణన్ ముందు చూపుతో గ్రామీణ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ అభివృద్ధి, సాగు నీటి సదుపాయాల పెంపు, రైతుల సంక్షేమం కోసం, జలధార జలహారతి పథకంను విస్తృతంగా అమలు చేస్తోంది. ఈ పథకం గొలుగొండ మండలం పప్పు శెట్టిపాలెం గ్రామపంచాయతీ ఉప్పాక చెరువు రూ.20 లక్షలు అంచనా వ్యయంతో పనులకు పరిపాలనా ఉత్తర్వులు జారీ చేయడం అనేది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది. ముఖ్యంగా పూడికతీత, గట్లు పునర్నిర్మాణము పనులు ఇంత పెద్ద ఎత్తున గొలుగొండ మండలం పప్పు శెట్టి పాలెం పంచాయితీలో చేపడుతున్న పూడికతీత పనులతో ప్రతి చెరువు నిండుకుండలా జల కళను సంతరించుకుంటుంది. ఈ పనుల ద్వారా200 ఎకరాలకు ఆయకట్టు సాగు నీటి లబ్ధి చేకూరుతుంది.


గొలుగొండ మండలం పప్పు శెట్టిపాలెం గ్రామ పంచాయతీ నందు ఉప్పాక చెరువు పూడికతీత తోపాటు గట్లు పునర్నిర్మాణముపనులకు రూ.20 లక్షలతో చేపట్టారు. 332 మంది ఉపాధి హామీ వేతనదారులతో10 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ చెరువు పూడికతీత గట్లు పునర్నిర్మాణ పనులను చేపడుతున్నారు. అటవీ ప్రాంతంలో కురిసే వర్షపు నీరు కాలువ ద్వారా చెరువుకు చేరనుంది. తద్వారా ఈ పంచాయతీతో పాటు పరిసర ప్రాంతాల గ్రామ పంచాయతీ లోని పంట భూములకు సాగునీరు కూడా అందనుంది. ఈ ప్రాంతంలో రైతులు సాగు చేస్తున్న మామిడి, వరి కూరగాయల పంటలకు నీరు సంవృద్ధిగా లభించనుంది. ఈ చెరువు పరిధిలో సుమారు 200 ఎకరాలకు ఆయకట్టుకు నీరు అందడంతో పాటు గణనీయంగా బోర్లు, బావులలో భూగర్భ జలాలు పెరగనుంది.

జలధార – జలహారతి కార్యక్రమంలో భాగంగా ఈ చెరువును పునరుద్ధించడం వలన చెరువుకు నీరు రావడంతో పాటు పశువులకు త్రాగు నీరు సమృద్ధిగా లభించడం, బోర్లు రీఛార్జ్ కావడం జరుగుతుందన్నారు. అదే విధంగా పంట పొలాలకు సాగు చేసుకోవడానికి సాగునీటి కొరత లేకుండా ఈ పథకం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.

332 మంది తో ఉపాధి హామీ పథకం ద్వారా జలధార– జలహారతి పనులు చేపట్టడం వలన ప్రతి కుటుంబానికి ఉపాధి దొరకడంతో పాటు వలసలు వెళ్ళే పరిస్థితి కనుమరుగైంది. ఈ పనుల ద్వారా జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సుమారు అదనంగా రూ.30 వేలు వరకు ఆదాయం కలుగుతోందన్నారు. ఈ పనులు కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయుచున్నారు.

ఈ కార్యక్రమం వల్ల వలసలు తగ్గి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతోంది. రైతులు మామిడి, వరి, కూరగాయల సాగుతో పాటు నీటి కొరత లేకుండా సంతోషంగా సాగు చేసుకునే పరిస్థితి ఏర్పడింది.

## సైబరాబాద్‌లో మ్యూల్ బ్యాంక్ అకౌంట్ల ముఠా అరెస్ట్




శేరిలింగంపల్లి (తెలుగు గళం ): సైబర్ మోసాలకు ఉపయోగించేందుకు అమాయకుల పేరిట బ్యాంక్ ఖాతాలను (మ్యూల్ అకౌంట్స్) సరఫరా చేస్తున్న ప్రధాన నిందితుడిని సైబరాబాద్ సైబర్ క్రైమ్ మరియు ఎస్ఓటి పోలీసులు సంయుక్త ఆపరేషన్‌లో అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్ వివరాలను సైబరాబాద్ డీసీపీ సాయి మనోహర్ మీడియాకు వెల్లడించారు. రాజస్థాన్‌కు చెందిన దిలీప్ సింగ్ (27) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, అతని వద్ద నుండి రూ. 1 లక్ష నగదు, 12 డెబిట్ కార్డులు, 1 క్రెడిట్ కార్డు, 7 చెక్ బుక్స్, 3 పాస్ బుక్స్ మరియు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాకు సంబంధించి ఇప్పటివరకు 8 బ్యాంక్ అకౌంట్స్‌పై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీసుల విచారణలో నిందితుడు దిలీప్ సింగ్‌కు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా 'జోర్డాన్', 'పింటూ బాయ్' అనే వ్యక్తులతో పరిచయం ఏర్పడినట్లు తేలింది. సైబర్ నేరాల సొమ్మును మళ్లించేందుకు బ్యాంక్ ఖాతాలను ఏర్పాటు చేస్తే భారీగా కమిషన్ ఇస్తామని వారు దిలీప్‌కు ఆశ చూపారు. ఇందులో భాగంగా ఒక్కో సేవింగ్స్ ఖాతాకు రూ. 25 వేలు, కరెంట్ ఖాతాకు రూ. 50 వేలు చొప్పున కమిషన్ ఇస్తామని ఒప్పందం కుదుర్చుకుని ఈ అక్రమ దందాకు తెరలేపారు.

ఈ కమిషన్ డబ్బులకు ఆశపడి దిలీప్ సింగ్ సమాజంలోని పేద, అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకున్నాడు. వారికి కొద్దిపాటి డబ్బులు ఆశ చూపించి, వారి డాక్యుమెంట్లతో బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేయించి ఆ కిట్లను సైబర్ ముఠాకు సరఫరా చేసేవాడు. అయితే ఈ వ్యవహారంలో కేవలం నిందితుడే కాకుండా, అతనికి కొందరు బ్యాంక్ ఉద్యోగులు (బ్యాంకర్స్) కూడా లోపాయికారిగా సహకరిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడి కావడం సంచలనం సృష్టిస్తోంది.

సులువుగా డబ్బులు సంపాదించవచ్చనే ఆశ చూపి బ్యాంక్ ఖాతాలను సేకరించే ఇలాంటి ముఠాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. ఎవరైనా తప్పుడు మార్గాల్లో ఖాతాలు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అమాయకులు తమ ఖాతాలను ఇతరులకు ఇచ్చి సైబర్ నేరాల్లో భాగస్వాములు కావద్దని, సైబరాబాద్ పోలీసులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## డ్రాగన్ తర్వాత
# ఆ జానర్‌కు గుడ్ బై



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'డ్రాగన్'. తాజాగా ఈ సినిమా నుంచి గ్లింప్స్ రిలీజ్ అవ్వగా.. నెట్టింట సూపర్ రెస్పాన్స్ సొంతం చేసుకుంటూ దూసుకుపోతుంది. ఇక ఈ సినిమా ప్రమోషన్స్ అప్పుడే స్టార్ట్ చేసిన ప్రశాంత్ నీల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని భారీ యాక్షన్ జానర్‌కు గుడ్ బై చెప్పనున్నట్లు తెలిపాడు. ఇప్పటికే ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో వచ్చిన కేజీఎఫ్, కేజీఎఫ్ 2, సలార్ వంటి చిత్రాలు బాక్సాపీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుని కాసుల వర్షాన్ని కురిపించాయి. ఇప్పుడు అదే జానర్‌లో రాబోతున్న 'డ్రాగన్' చిత్రంపై కూడా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.

అయితే.. ఒకపక్కా ప్రశాంత్ నీల్ వరుస హిట్స్ అందుకుంటున్నాడు అనే టాక్ ఉన్నా.. మరో పక్కా మాత్రం ఒకటే జానర్‌తో విసుగుచెందుతున్నారు కొందరు నెటిజన్లు. కేజీఎఫ్ మొదలు ఇప్పుడు రాబోయే డ్రాగన్ వరకు కూడా అదే డార్క్ భారీ యాక్షన్ జానర్‌తో విసుగుచెందిన నెటిజన్లు కొత్త కథ కావాలంటూ కామెంట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రశాంత్ నీల్.. ఇకపై భారీ యాక్షన్ జానర్‌కు గుడ్ బై చెప్పబోతున్నట్లు అన్నట్టు ప్రకటించడం విశేషంగా మారింది. అయితే.. ప్రభాస్ సలార్ 2 కూడా లైన్‌లో ఉండగా.. డ్రాగన్, సలార్ 2 అనంతరం కొత్త కథను తెరకెక్కించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుండగా.. నెటిజన్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# 158కు క్లాప్ కొట్టిన
## కల్యాణ్ బాబు
### ఎమోషనల్ ట్వీట్ షేర్ చేసిన చిరు



మెగా ఫ్యాన్స్ ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న టైమ్ రానే వచ్చింది. మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'మెగా-158' పూజా కార్యక్రమాలు మే 21న హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. 'వాల్తేరు వీరయ్య' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత చిరంజీవి, బాబీ కాంబోలో రాబోతున్న ఈ ప్రాజెక్టుపై అనౌన్స్‌మెంట్ నుంచో భారీ హైప్ క్రియేట్ అయ్యింది. తాజాగా జరిగిన ఈ పూజా కార్యక్రమాలకు మెగా కుటుంబ సభ్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు హాజరై సందడి చేశారు. మెగా బ్రదర్ నాగబాబు, పవర్ స్టార్, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హాజరయ్యారు.

ఇక ముహూర్తపు షాట్‌కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్లాప్ కొట్టగా.. ఆ ఫొటోను షేర్ చేస్తూ మెగాస్టార్ చిరంజీవి ఎమోషనల్ పోస్ట్ షేర్ చేశాడు. 'ఈ రోజు కల్యాణ్ బాబుకి, నాకు మధ్యలో క్లాప్ కనిపిస్తుంటే... 30 సంవత్సరాల క్రితం ఇదే సీన్ రివర్స్‌లో జరిగిన సందర్భం గుర్తుకు వస్తోంది - 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' ఈ రోజు డిప్యూటీ సీఎం హోదాలో టైమ్ తీసుకుని వచ్చి, నా 158వ సినిమా ముహూర్తంలో పాల్గొని, క్లాప్ ఇచ్చి యూనిట్ సభ్యులందరినీ ఆనందపరిచినందుకు థాంక్యూ' అంటూ ఫొటోలు పంచుకోగా అవి వైరల్ అవుతున్నాయి. కాగా.. ఈ సినిమాలో చిరంజీవికి కూతురిగా, ఒక కీలక పాత్రలో నటించబోతున్న యంగ్ అండ్ టాలెంటెడ్ బ్యూటీ అనస్వర రాజన్ కూడా ఈ వేడుకకు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.




# బన్నీతో సినిమా నిజమే

మలయాళ దర్శకుడు బాసిల్ జోసెఫ్, అల్లు అర్జున్ కాంబోలో ఓ భారీ ప్రాజెక్ట్ రాబోతున్నట్లు గత కొద్ది కాలంగా వార్తలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబోలో ఓ యాక్షన్ డ్రామా వస్తున్నట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో భాగంగా.. బాసిల్ జోసెఫ్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఈ క్రేజీ కాంబోపై వస్తున్న వార్తల గురించి బాసిల్ జోసెఫ్ మాట్లాడుతూ.. అల్లు అర్జున్ లాంటి ఒక పెద్ద స్టార్ హీరోతో సినిమా చేయడం అనేది చాలా పెద్ద విషయమని, దానికి సుదీర్ఘమైన ప్రక్రియ అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి భారీ ప్రాజెక్టులను పట్టాలెక్కించాలంటే స్క్రిప్ట్ వర్క్ నుండి ప్రీ-ప్రొడక్షన్ వరకు ఎంతో సమయం, పక్కా ప్రణాళికకావాలని చెప్పారు. ఖచ్చితంగా సరైన సమయం వచ్చినప్పుడు ఈ సినిమా మొదలవుతుందని ఆయన స్పష్టం చేశారు. అయితే ప్రస్తుతానికి ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కథ లేదా ఇతర మరిన్ని వివరాలను తాను వెల్లడించలేనని చాలా చాకచక్యంగా సమాధానం ఇచ్చారు. కాగా.. ప్రస్తుతం అల్లు అర్జున్ తన మోస్ట్ అవైటెడ్ మూవీస్ అట్లీ 'రాకా', లోకేష్ కనగరాజ్ తెరకెక్కిస్తున్న 'ఏ-23' షూటింగ్స్‌లో ఫుల్ బిజీగా ఉండగా.. బాసిల్ జోసెఫ్ కూడా తన తదుపరి చిత్రాల పనుల్లో ఉన్నారు. ఈ ఇద్దరి కాంబినేషన్ సెట్ అయితే మాత్రం ఇండియన్ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు క్రియేట్ అవ్వడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# నమ్మిన వాళ్లనే మోసం చేస్తున్న మనోజ్

రా కింగ్ స్టార్ మంచు మనోజ్ నటిస్తున్న వరుస ప్రాజెక్టులలో 'డేవిడ్ రెడ్డి' ఒకటి. ఈ సినిమాను వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్, ట్రూ రాడిక్స్ బ్యానర్స్‌పై నల్లగంగుల వెంకట్ రెడ్డి, భరత్ మోటుకూరి నిర్మిస్తున్నారు. డైరెక్టర్ హనుమా రెడ్డి యక్కంటి రూపొందిస్తున్నారు. బ్రిటీష్ కాలం నాటి బ్యాక్ డ్రాప్‌తో ఇంటెన్స్ యాక్షన్ డ్రామా కథతో భారీ పాన్ ఇండియా చిత్రంగా తెరకెక్కుతోన్న ఈ మూవీ తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడలో ఈ దసరా పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. హీరో మనోజ్ పుట్టిన రోజు కావడంతో.. ఆ సందర్భంగా 'డేవిడ్ రెడ్డి' సినిమా టీజర్ రిలీజ్ చేశారు.

ఈ టీజర్ గమనిస్తే.. 1897 నుంచి 1920 మధ్య బ్రిటీష్ పాలనా కాలం నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమాలోని ప్రతి విజువల్, ప్రతి షాట్, నటీనటుల ఎంపిక.. ఇలా అన్ని విషయాల్లో హై క్వాలిటీ మేకింగ్ వ్యాల్యూస్ కనిపిస్తున్నాయి. మహాత్ముడి అహింసా మార్గానికి భిన్నంగా హింసా మార్గాన్ని ఎంచుకుంటాడు డేవిడ్ రెడ్డి. అమాయక భారతీయుల్ని హింసిస్తున్న ఆంగ్లేయులపై ప్రతి దాడులు చేస్తూ వారికి దడ పుట్టిస్తాడు. దేశంలో నెహ్రూ, బోస్ వంటి అగ్ర నాయకులు డేవిడ్ రెడ్డి గురించి తెలుసుకుంటూ ఉంటారు. మరోవైపు డేవిడ్ రెడ్డి రూపంలో తమ సామ్రాజ్యానికి పొంచి ఉన్న ప్రమాదం గురించి లండన్‌లోని బ్రిటీష్ ఇంటెలిజెన్స్ వార్ రూమ్‌లో చర్చలు జరుగుతుంటాయి. 50 బెటాలియన్లలోని 2 వేల మందిని ఒంటరిగా ఎదుర్కొన్న డేవిడ్ రెడ్డి సాహసం, దేశాన్ని మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్న అతని వ్యక్తిత్వం బ్రిటీషర్స్‌ను ఆకర్షిస్తుంది. డేవిడ్ రెడ్డిని తమ కోసం పనిచేసేలా ఒప్పించాలని బ్రిటీషర్స్ ప్లాన్ చేస్తారు. అమాయకుల్ని కాపాడే డేవిడ్ రెడ్డి దేశాన్ని ఎందుకు మోసం చేయాలనుకున్నాడు?, భారతీయులే అతన్ని అరెస్ట్ చేయాలని ఎందుకు కోరుకున్నారు?, డేవిడ్ రెడ్డి అంతిమ లక్ష్యం ఏంటి, బ్రిటీష్ యువతితో అతని ప్రేమ కథ ఎలా సాగింది...? ఇలాంటి అంశాలతో టీజర్ ఆద్యంతం ఆసక్తి కలిగించింది. డేవిడ్ రెడ్డి కాదు రాక్షస రెడ్డి అని బ్రిటీషర్స్ భయంతో చెప్పడం అతని క్యారెక్టర్‌లోని వైల్డ్ నెస్‌ను చూపిస్తోంది. మొత్తంగా ఈ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ సినిమాపై క్యూరియాసిటీ పెరిగేలా చేసింది.

# త్రిప్తి డిమ్రి
## సరికొత్త అవతారం

బాలీవుడ్ సెన్సేషనల్ బ్యూటీ త్రిప్తి డిమ్రి 'యానిమల్' సినిమాలో జోయాగా నటించి దేశవ్యాప్తంగా ఎంతటి క్రేజ్ తెచ్చుకుందో అందరికీ తెలిసిందే. ఇందులో రణ్‌బీర్ కపూర్ ప్రియురాలిగా బోల్డ్ లుక్‌తో ఇండస్ట్రీని షేక్ చేసిన ఈ భామ.. ఆ తర్వాత గ్లామర్ పాత్రలు చేసినప్పటికీ సరైన హిట్ అందుకోలేకపోయింది. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న హై వోల్టేజ్ యాక్షన్ మూవీ 'స్పిరిట్'లో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో పాటు త్రిప్తి.. బాలీవుడ్ గ్లామర్ క్వీన్‌తో కలిసి 'మా బెహెన్' చిత్రంలో కీలక పాత్రలో కనిపించనుంది. ఇందులో ఆమె త్రిప్తి (జయా) తల్లిగా రేఖా పాత్రలో నటిస్తుండగా.. సురేష్ త్రివేణి తెరకెక్కిస్తున్నారు. గతంలో త్రిప్తి, బాలీవుడ్ ఎవర్ గ్రీన్ గ్లామర్ క్వీన్ మాధురి కాంబోలో వచ్చిన 'భూల్ భూలయ్యా-3' బాక్సాఫీసు వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. ఇక ఇప్పుడు వీరిద్దరి కాంబోలో సరికొత్త చిత్రం రాబోతుండటంతో ప్రేక్షకుల్లో హైప్ క్రియేట్ అయింది.

ఈ కథ తల్లీ కూతుళ్ల బంధం చుట్టూ తిరగబోతోందని టాక్. అయితే ఇది సాధారణ కథ కాదు. కుటుంబ సంబంధాలు, తరతరాల మధ్య వచ్చే విభేధాలు, వారసత్వం వల్ల ఫ్యామిలీలో తలెత్తే ఘర్షణలు, వాటిలో ఉండే ప్రేమను వినోదాత్మకంగా చూపించబోతున్నారట. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్, ట్రైలర్ త్రిప్తి సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. ఈ లుక్ చూసి నెటిజన్లు షాక్ అవుతున్నారు. ఇన్నాళ్లు గ్లామర్ డాల్‌లా కనిపించిన త్రిప్తి.. ఇందులో చపాతీ కర్ర చేతిలో పట్టుకుని నుదుటిన బొట్టు, చుడిదార్‌లో పక్కా మధ్యతరగతి గృహిణిలా కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆమె లోని ఈ కొత్త యాంగిల్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. అయితే ఈచిత్రం థియేటర్స్‌లో కాకుండా నేరుగా ఓటీటీలోకి రాబోతుండటం విశేషం. 'మా బెహెన్' హక్కులను ప్రముఖ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోగా.. జూన్ 4నుంచి స్ట్రీమింగ్ అందుబాటులోకి రాబోతున్నట్లు కూడా త్రిప్తి ప్రకటించింది.




Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.